

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE


సామాన్యుడి ఆయుధంగా

సంపుటి : 5 | సంచిక : 203 | శనివారం 04- 05 - 2024 | ఎడిటర్ : బరిగెల శివ | పేజీలు : 8 | వెల : 5.00

పబ్లిషర్స్ : తెలంగాణ హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ విజయవాడ, ఢీల్లీ, కర్ణాటక, బెంగళూర్, తమిళనాడు చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్









# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా

సంపుటి : 5 సంచిక : 203 శనివారం 04- 05 - 2024 ఎడిటర్ : బరిగెల శివ ■ పేజీలు : 8 ■ వెల : 5.00


పబ్లిషర్స్ : తెలంగాణ హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ విజయవాడ, ఢీల్లీ, కర్ణాటక, బెంగళూర్, తమిళనాడు చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్







## రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ ముఖ్యమంత్రి




**హైదరాబాద్, జై భీమ్ న్యూస్ :**

రాష్ట్రంలో మూతబడిన షుగర్ ఫ్యాక్టరీలను తెరుస్తామంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చెరకు రైతులను మోసం చేస్తోందని నిజామాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ విమర్శించారు. నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలం గన్నారంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ధర్మపురి అర్వింద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూతబడిన షుగర్ ఫ్యాక్టరీలను తెరిపించేందుకు రూ.42వేల కోట్లు బ్యాంకులకు చెల్లించేందుకు జరుగుతున్న యత్నాలను ఆయన బయటపెట్టారు. రూ.600 కోట్ల అప్పు ఉంటే రూ.42 వేల కోట్లు ఎలా కడతారని ప్రశ్నించారు. ఇది పూర్తిగా ఎన్నికల స్టంట్ అని విమర్శించారు. షుగర్ ఫ్యాక్టరీ భూముల్లో రియల్ ఎస్టేట్ దందా చేసేందుకే రేవంత్ రెడ్డి హడావుడిగా బకాయిల విడుదలకు బ్యాంకర్లతో చర్చిస్తున్నారని ధర్మపురి అర్వింద్ విమర్శించారు. రేవంత్ రెడ్డి రియల్ఎస్టేట్ ముఖ్యమంత్రి అని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నంతకాలం రైతులకు రుణమాఫీ జరగదని వ్యాఖ్యానించారు. ఎన్నికలప్పుడే కాంగ్రెస్‌కు ప్రజలు, ఓటర్లు గుర్తుకొస్తారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారంటీలు.. ఆరు గుడ్లలాంటివి అని.. అవి ఎప్పుడు పొదుగుతాయో తెలియవని విమర్శించారు. రైతులకు భరోసా కల్పిస్తామని చెప్పి.. రైతుబంధును బంద్ చేసిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కుతుందని అన్నారు.

## రైతు ప్రాణం తీసిన వరి కొయ్యలు

**నిజామాబాద్, జై భీమ్ న్యూస్ :**

పొలంలోని వరికొయ్యలు ఓ రైతు ప్రా ణాలను తీసింది. ఈ విషాదకర సంఘట న నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం పోతునూరులో చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెద్ద వాల్గోట్ గ్రామానికి చెందిన కిషన్ అనే రైతు పోతునూరులో గల వ్యవసాయ భూమిలో వరి కొయ్యలు కాల్చేందుకు నిప్పు పెట్టాడు. ప్రమాదవశాత్తు కిషన్ మంటల మధ్యలో చిక్కుకొని ఊపిరాడక మృతి చెందాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కిషన్ మృతితో బంధువుల రోదనలు మిన్నంటాయి.








# వారణాసి పోరుతో వంతు మారనుంది

- దేశ ప్రధానిపై పోటీ చేస్తున్న బరిగెల శివ
- వరంగల్ వాసి వారణాసిలో పోటీ చేయడం దేశవ్యాప్తంగా చర్చకుదారి తీసింది
- అంబేద్కర్ వారసుడి సాహసం అత్యంత విలువగలది
- రాజ్యాంగం ప్రమాదంలో ఉన్నందునే దేశ రాజకీయాలలో మార్పు రావాలంటున్న శివ
- మహనీయుల ఆశయం కోసం పాటుపడాలంటే కొండంత ధైర్యముండాలి
- వారణాసిలో రాజ్యాంగం పట్టుకుని ప్రచారం చేయడం కొత్త చరిత్రకు దారితీసింది
- రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా పోరాడుతున్న బరిగెల శివ
- కష్టంఫలితాన్ని ఇవ్వకపోవచ్చుకానీ కాలక్రమమైన విజయాన్ని వరింపజేస్తుంది
- అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రుల ఓటమి తరహాలోనే నేడు ప్రధానమంత్రి ఓటమిపాలవ్వాలి
- కేంద్ర ఎన్నికల సంఘం నిక్షప్తపాత వ్యవహార ధోరణి ప్రదర్శించాలి

**హైదరాబాద్, జై భీమ్ డెస్క్**

భారతదేశంలో పార్లమెంటు ఎన్నికల పోలింగ్ తేదీ సమీపిస్తున్న వేళ దేశ ప్రజల్లో ఎనలేని ఉత్కంఠత నెలకొన్న దని జై భీమ్ సంస్థల చైర్మన్ బరిగెల శివ అన్నారు. గత రెండు దఫాలుగా దేశాన్ని పాలించిన బిజెపి ప్రభుత్వం అణ గారిన వర్గాలను అణిచివేయుటలో ఎక్కడ వెనకాడ లేదని తీవ్రంగా విమర్శించారు.బిజెపి రాజ్యాంగాన్ని మారుస్తామని బాజాప్త గెజిట్ తీసిన మూలంగానే దేశ ప్రజల్లో ఎక్కడలేని అభద్రత భావం నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. వరంగల్ వాస్తవ్యుడు వారణాసిలో ప్రధానమంత్రి మోదీపై పోటీచేయడం వెనుకాల కేవలం దేశ ప్రజల్ని చైతన్య పరచడం కోసమేనంటూ చెప్పుకోచ్చారు.ఇప్పటికే దేశప్రజల్లో భారతదేశ ముఖచిత్రం ప్రమాదంలో ఉందనే భావన అత్యధికంగా నెలకొలుపబడిందన్నారు. వారణాసి బయలుదేరి న బరిగెల శివకు రామగుండం రైల్వే స్టేషన్ వద్ద ఆత్మీయ మిత్రులు ఘనంగా సన్మానించి ధైర్యపరిచారు.కష్టాల తో కూడుకున్న పోరాటాలు సకాలంలో సత్ఫాలితాలను ఇవ్వకపోవచ్చుగాని కాలక్రమేనా విజయాన్ని వరింపచేస్తాయని స్పష్టంగా తెలియజేశారు.దేశ రాజకీయాల్లో రాజకీయ పరిణామాలు అత్యంత హీనంగా, క్రూరంగా తయారవ్వడానికి ప్రధాన కారణం రాజకీయ విశ్లేషణపై ప్రజలకు అవగాహన లేకపోవడమేనన్నారు. దేశ రాజకీయాల్లో మేకపోతు గాంబీర్యం ప్రదర్శించిన ప్రతి రాజకీయ నాయకుడు చిన్న, పెద్ద తారతమ్య భేదం లేకుండా సామాన్య ప్రజల్ని ఓట్లు అడగడంలో వంగి.... వంగి.... దండాలు పెడుతున్నారని ఎద్దేవచేశారు. మల్లొకసారి అవకాశం ఇవ్వండి అంటూ మాయమాటలు చెబుతున్న రాజకీయ నాయకుల ప్రలోభాలకు తలోగ్గద్దని దేశ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలో ఎన్నికల



నియమావళి నిష్పక్షపాతంగా జరగాలని పిలుపునిచ్చారు. సామాన్య ప్రజలు స్వచ్ఛందంగా ఓటు వేసే అవకాశం కల్పించాలని కోరినారు. మండుటెండలో ప్రజలు ఓట్లు వేయడానికి అనేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడే ఆస్కారమున్నదని గమనించిన కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల పోలింగ్ సమయాన్ని సవరణచేస్తూ ప్రజలకు ఓటు వేసే అవకాశం కల్పించడం అభినందనీయమన్నారు. కులాలకతీతంగా మతాలకతీతంగా రాజకీయాల్లో మార్పులు సంభవించడం సాధ్యమయ్యే పనేననంటూ ఆశ్చర్యం వ్యక్తపరిచారు. ఓడిపోతామన్న భయంతో రాజకీయ నాయకులు విపరీతమైన కుట్రలు పన్నుతుండడం ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు గమనిస్తూ ఎన్నికల నియమాలను కఠినతరంగా మార్చి వ్యవహరిస్తుండడం రాజ్యాంగంలో భాగమేనన్నారు.వారణాసిలో పోరుకు సిద్ధమైన తనపై కఠినమైన ఆంక్షలు కొనసాగుతున్నప్పటికిని మానసిక ధైర్యం తెచ్చుకొని పోటీలో స్వతంత్ర అభ్యర్థిగా నిలుస్తున్నానని తెలిపినారు. వారణాసి 2లో..

### హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధాని చేయడానికి

## చంద్రబాబు కుట్ర



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్ :**

ఇవి తెలంగాణ భవిష్యత్, తలరాతను మార్చే ఎన్నికలని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధాని చేయడానికి చంద్రబాబు లాంటి వాళ్లు కుట్ర చేస్తున్నారని విమర్శించారు. వాళ్ల ఆటలు సాగకూడ దంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. ఆరు గ్యారంటీల్లో ఒక్కటే అమలుచేసి ఐదు అమలు చేశామని అబద్ధం చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. సిద్దిపేట జిల్లా అక్కంపేటలో కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్‌కు మద్దతుగా హరీశ్ రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అన్నవస్త్రం కోసం పోతే ఉన్న వస్త్రం పోయినట్లు.. అయిందన్నారు. చెక్‌బౌన్స్ అయితే శిక్ష పడుతుంది.. కాంగ్రెస్ బాండు పేపర్లు బౌన్స్ అయ్యాయి. అందుకు కాంగ్రెస్‌కు శిక్ష పడాలని చెప్పారు.

## పద్మశ్రీకి ఇంత కష్టమా!

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్:**

పద్మశ్రీ అవార్డు గ్రహీత, ప్రముఖ జానపద కళాకారుడు కిన్నెర మొగులయ్య ఆర్థిక పరిస్థితి బాగోలేక రోజువారీ కూలీగా మారినట్లు సోషల్ మీడియాల్లో వార్తలు తెగ వైరల్ అవుతున్నాయి. ఇందుకు సంబంధించిన వీడియోలు కూడా సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి.గత ప్రభుత్వ హయాంలో నెలనెలా ఇచ్చిన రూ.10 వేల పింఛన్ ఆగిపోయిందని బీఆర్ఎస్ సర్కారు ఇచ్చిన కోటి రూపాయలతో తన పిల్లల పెళ్లిళ్లు చేయడంతో పాటు, హైదరాబాద్ సమీపంలో ఉన్న తుర్కాయాంజల్‌లో ఓ ప్లాట్ కొని ఇల్లు కట్టడంతో డబ్బులు అన్నీ ఖర్చు అయిపోయాయని దీంతో మొగులయ్య రోజువారీ కూలిగా మారారంటూ వార్తలు తెగ ప్రచారమవుతున్నాయి. అయితే వార్తలపై ప్రభుత్వం స్పందించింది. ప్రభుత్వం నెలనెలా ఇచ్చే రూ.10 వేల పింఛన్ ఆగిపోయిందని వస్తున్న వార్తలపై తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ స్పందించింది.



ఈ మేరకు రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ ఓ ప్రకటన విడుదల చేశారు.మొగులయ్యపై వస్తున్న వార్తలు నిరాధారమైనవని స్పష్టం చేశారు. 12 మెట్ల కిన్నెర కళాకారుడు దర్శనం మొగులయ్యకు తెలంగాణ ప్రభుత్వం ప్రతి సందర్భంలో అండగా ఉంటూ వస్తుందని తెలిపారు. ఆయన కళను గౌరవించి ఆయనకు పద్మశ్రీ పురస్కారానికి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం నుంచి



మొదలుకొని ఆయనకు నగదు ప్రోత్సాహక బహుమతిని, నెలవారీగా కళాకారుల పెన్షన్‌ను అందించడం వరకు అన్ని రక్షణ చర్యలను ప్రభుత్వం తీసుకుందని వివరించారు. గతంలో మొగులయ్యకు కోటి రూపాయలను నగదు ప్రోత్సాహక బహుమతిగా అందించినట్లు వెల్లడించారు. ఆ మొత్తం ఆయన ఖాతాలోనే జూన్ 2022లో జమ చేసినట్లు స్పష్టంచేశారు. జూన్ నెల 2021 నుంచి

## వీడియో కాన్ఫరెన్స్ వద్దని కోర్టును కోరిన కవిత

**హైదరాబాద్, అక్షరన్యూస్:**



లిక్కర్ స్కామ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్సీ కవిత జ్యూడీషియల్ కస్టడీ మే 7వ తేదీతో ముగియనుంది. దీంతో ఆమెను కోర్టు ముందు హాజరు పరచనున్నారు అధికారులు. అయితే, తనను కోర్టుకు నేరుగా హాజరుపరచాలని.. వీడియో కాన్ఫరెన్స్ వద్దని కోర్టును కోరారు కవిత. ఈ కేసులో కవిత అరెస్టైనప్పటి నుంచి నాలుగుసార్లు కస్టడీని పొడించింది రౌస్ అవెన్యూ కోర్టు ధర్మాసనం. కోర్టుకు హాజరైన సందర్భంగా కుటు ంబ సభ్యులను కలిసే అవకాశం ఏర్పడింది. అయితే, గతంలో కోర్టులో విచారణకు హాజరైన కవిత.. మీడియా తో మాట్లాడారు. ఈ చర్యపై ట్రయల్ కోర్టు జడ్జి ఆగ్ర హం వ్యక్తం చేశారు. దీంతో తదుపరి విచారణకు వీడి యో కాన్ఫరెన్స్ ద్వారా హాజరుపరిచారు అధికారులు. కానీ, ఈసారి అలా చేయబోనని.. తనను నేరుగా కోర్టు కు హాజరుపరచాలని కోర్టును కోరారు ఎమ్మెల్సీ కవిత. మరి దీనిపై న్యాయస్థానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే తెలియాలి.

## ఆత్మహత్య యత్నం చేసిన వాగేశ్వరీ ఫార్మసీ కళాశాల విద్యార్థిని





**కరీంనగర్, జై భీమ్ న్యూస్ :**
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రానికి చెందిన వాగేశ్వరీ ఫార్మసీ కళాశాలకు చెందిన శివప్రియ (22) ప్రైవేట్ హాస్టల్ భవనంపై నుంచి దూకి విద్యార్థిని ఉదయం ఆత్మహత్యాయత్నం చేయడంతో తల, మొఖంకు తీవ్ర గాయాలు అయ్యాయి. వివరాల్లోకి వెళితే మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రాంతానికి చెందిన శివప్రియ రామకృష్ణ కాలనీకి చెందిన ఒక ప్రైవేట్ వసతి గృహంలో ఉంటూ వాగేశ్వరి కళాశాలలో డి పార్మసి చదువుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. హఠాత్తుగా ఒక్కసారి విద్యార్థిని ఈ ఘనటనకు పాల్పడటంతో స్థానికులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. సంఘటన స్థలానికి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని తెలిపారు.

## హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధాని చేయడానికి చంద్రబాబు కుట్ర

మొదటిపేజీ తరువాయి
కాంగ్రెస్ వచ్చాక నిత్యావసర వస్తువుల ధరల కొండెక్కాయి. మంచినీళ్లు వస్తలేవు, పింఛన్లు వస్తలేవు. కేసీఆర్ తెచ్చినవన్నీ తీసేస్తున్నారు. కాంగ్రెస్ పాలనలో అన్నీ గోవిందా గోవిందా పాటలా మారాయి. దళిత బంధు, రైతుబంధు, రైతుబీమా, కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి పింఛను అన్నీ గోవిందా. మహాలక్ష్మి గ్యారంటీ మహా మోసం. ఈ ఎన్నికల్లో వినోదన్నను గెలిపిస్తే కాంగ్రెస్ మెడలు వంచి హామీలను అమలు చేస్తాం. ఆయన అభివృద్ధి సాధకుడు. గత ఐదేండ్లలో కరీంనగర్‌కు బండి సంజయ్ ఏం చేశాడు?, బీజేపీ పదేండ్ల పాలనలో ఉప్పు, పప్పు ధరలు పెరిగాయి. తెలంగాణకు కేసీఆర్ శ్రీరామ రక్ష ముసలోళ్లు కేసీఆర్ ఇచ్చిన కంటివెలుగు కళ్లద్దాలు పెట్టుకుని మూడో నంబరు బటన్ నొక్కాలని హరీశ్ రావు అన్నారు.

## వారణాసి పోరుతో వంతు మారనుంది

మొదటిపేజీ తరువాయి
ప్రజలతో పాటు దేశప్రజలు తనస్వచ్ఛంద పోరుకు సహకరించాలని తెలిపినారు. ప్రధాన పార్టీలు పార్లమెంట్ అభ్యర్థులకు సీట్ల కేటాయింపులతోపాటు కోకోల్లలం డబ్బులను పార్టీలఫండుగ ఇస్తుండగా కరకు రాజకీయాలకు తెలుపుతున్న రాజకీయ నాయకులు సామాన్య రాజకీయ నాయకులను రాజకీయాల్లో నిలదొక్కుకోకుండా అణిచివేస్తున్నారు. ఆయా జాతుల వారిగా ఆయాకులాల వారీగా పోరాట యోధులను కాపాడుకుంటేనే దేశానికి రక్షణనని పేర్కొన్నారు. దేశ ప్రజల రక్షణార్థం భారత రాజ్యాంగం కలకాలం బ్రతికుండాలని వేడుకున్నారు. రాజ్యాంగ రక్షణపట్ల బహిరంగంగా మోదీని ఎదిరించి బిజెపి కుట్రలను బహిర్గతం చేస్తున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. భారత రాజ్యాంగం రక్షణే భారతదేశ రక్షణగా దేశ ప్రజలందరూ భావించాలని పిలుపునిచ్చారు. ఎన్నో కరుడు గట్టిన శ్రమలను తట్టుకొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని నిర్మించారని అట్టి రాజ్యాంగాన్ని ఎన్నిసార్లు పటణంచేసిన తనివి తీరదని అభివర్ణించారు. దేశ ప్రజలందరూ రైతు వ్యతిరేక నల్ల చట్టాలకోసం దేశంలోని ఉత్తర, దక్షిణ ప్రాంతాల రైతులు ప్రాణాలకు తెగించి 800 రోజులు పోరాడిన రీతిగా భారతదేశాన్ని కాపాడుకొనుటకు ప్రతి పౌరుడు ప్రతి ఓటరు మహాశయులు అప్రమత్తంగా ఉండి కొరడాలని కోరుతున్నారు. తన వారణాసి పోరుపై తనకు విశ్వాసముందని దేశ ప్రజలు సరియైన తీర్పునివ్వబోతున్నారని ఆశాభావం వ్యక్తపరిచారు. స్వచ్ఛమైన వారణాసి పోరుతో బిజెపి వంతు దేశవ్యాప్తంగా ముగియనుందని పేర్కొన్నారు.

## పద్మశ్రీకి ఇంత కష్టమా!

మొదటిపేజీ తరువాయి
మొగులయ్యకు ప్రతి నెలా రూ.10,000 ల చొప్పున పెన్షన్‌ను ఏప్రిల్ 2024 వరకు అందిం చినట్టు స్పష్టంచేశారు. మరోవైపు..ఈ వార్తలపై సీఎం రేవంత్ రెడ్డి సీపీఆర్వో బి. అయోధ్య రెడ్డి కూడా ఐఎఫ్ఎంఐఎ స్ రిపోర్టును ట్విట్టర్ వేదికగా పంచుకు న్నారు.తెలంగాణ ప్రభుత్వం కవులు, కళాకారులను ఎప్పుడూ గౌరవిస్తుందని వారికి ప్రత్యేక ప్రోత్సాహకాలు ప్రకటిం చి అత్యున్నతంగా గౌరవిస్తుందని చెప్పుకొచ్చారు. గుస్సాడి కనకరాజు,దర్శనం మొగులయ్య తదితరులకు క్రమం తప్ప కుండా పెన్షన్ చెల్లింస్తోందన్నారు. ఈ మేరకు.. మార్చి 31 రోజున ముగిల య్యకు పెన్షన్ చెల్లించిన రిపోర్టు సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. ఇదిలా ఉంటే మొగులయ్య వార్తలపై బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా స్పందించారు. ట్విట్టర్ వేదికగా స్పందించిన కేటీఆర్ మొగులయ్యకు కీలక హామీ ఇచ్చారు. మొగులయ్య కుటుం బాన్ని తాను వ్యక్తిగతంగా ఆదుకుంటానని తన కార్యాలయ సిబ్బంది వెంటనే మొగులయ్య వద్దకు వెళ్తారని కేటీఆర్ ట్వీట్ చేశారు.

# తెలంగాణకు కాంగ్రెస్ స్పెషల్ మేనిఫెస్టో

**- ఆ 5 గ్రామాలు వెనక్కి**
**- కీలక హామీలు ఇవే**

**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**
పార్లమెంట్ ఎన్నికల వేళ కాంగ్రెస్ హైకమాండ్ తెలంగాణకు స్పెషల్ మేనిఫెస్టో రూపొందించింది. జాతీయ మేనిఫెస్టో పాంచ్ న్యాయ్‌తో పాటు తెలంగాణ ప్రజలకు ప్రత్యేక హామీలతో రూపొందించిన తెలంగాణ మేనిఫెస్టోని నేడు గాంధీభవన్‌లో విడుదల చేశారు. తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ, మంత్రి శ్రీధర్ బాబు తదితరులు మేనిఫెస్టోను విడుదల చేశారు. యువత, మహిళలే లక్ష్యంగా చేసుకుని రూపొందించిన జాతీయ మేనిఫెస్టోలో సామాజిక సంక్షేమ పథకాలతో పాటు 25 గ్యారంటీలను హస్తం పార్టీ చేర్చింది. తెలంగాణ ప్రత్యేక మేనిఫెస్టోలో స్థానిక అంశాలకు ప్రాధాన్యం ఇచ్చారు. విభజన హామీలు, రైల్వే ప్రాజెక్టులు, కేంద్ర విశ్వవిద్యాలయాలను ఇందులో చేర్చారు.

**తెలంగాణ ప్రజలకు ప్రత్యేక హామీలు ఇవే**
ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 ప్రకారం.. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో ఉక్కు కర్మాగారం, హైదరాబాదులో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ , హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారి పక్కనుంచి రాపిడ్ (వేగవంతమైన) రైల్వే వ్యవస్థ, మైనింగ్ విశ్వవిద్యాలయం ఏర్పాటు.

**ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014**
ప్రకారం ఆంధ్రాలో విలీనం అయిన ఐదు గ్రామాలు అయినా ఏటపాక, గుండాల, పురుషోత్తం పట్నం, కన్నెగూడెం,పిచుకలపాడులు తిరిగి తెలంగాణలో విలీనం.

- హైదరాబాద్ మహానగరానికి బీజేపీ ప్రభుత్వం రద్దు చేసిన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ ఇన్వెస్ట్మెంట్ రీజియన్ ప్రాజెక్ట్ పునఃప్రారంభం.



- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకి జాతీయ హోదా
- నూతన ఎయిర్ పోర్టుల ఏర్పాటు
- నీతి ఆయోగ్ ప్రాంతీయ కార్యాలయం హైదరాబాదులో ఏర్పాటు
- రామగుండం- మణుగూరు నూతన రైల్వే లైన్ ఏర్పాటు
- కేంద్రీయ విద్యాలయాల సంఖ్య పెంపు
- నవోదయ విద్యాలయాల సంఖ్య రెట్టింపు
- జాతీయ క్రీడల విశ్వవిద్యాలయం ఏర్పాటు
- నాలుగు నూతన సైనిక పాఠశాలల ఏర్పాటు
- ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఈఆర్) ఏర్పాటు
- ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫారెన్ ట్రేడ్ (ఐఐఎఫ్‌టీ) ఏర్పాటు
- భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ (ఐఏఆర్ఐ) క్యాంపస్ ఏర్పాటు
- నేషనల్ ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటు
- అధునాతన వైద్య పరిశోధనల కోసం ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) పరిధిలో కేంద్ర వైద్య పరిశోధన సంస్థ ఏర్పాటు
- 73 %ు% 74 వ రాజ్యాంగ సవరణ ప్రకారం కేంద్ర ప్రభుత్వ నిధులు గ్రామ సర్పంచులకు నేరుగా బదిలీ
- ప్రతి ఇంటికి సౌర శక్తితో కూడిన సొంత విద్యుత్ ఉత్పత్తి వ్యవస్థ ఏర్పాటు
- హైదరాబాద్- బెంగళూరు ఐటీ, ఇండస్ట్రియల్ కారిడార్, హైదరాబాద్ - నాగపూర్ ఇండస్ట్రియల్ కారిడార్, హైదరాబాద్-వరంగల్ ఇండస్ట్రియల్ కారిడార్, హైదరాబాద్ నుంచి నల్గొండ మీదుగా మిర్యాలగూడ ఇండస్ట్రియల్ కారిడార్, సింగరేణి పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు
- డ్రై పోర్టు ఏర్పాటు
- హైదరాబాదులో సుప్రీంకోర్టు బెంచ్ ఏర్పాటు
- అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సాంస్కృతిక, వినోద కేంద్రం
- మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు జాతీయ హోదా

# వాక్ స్వాతంత్ర్యానికి సంకెళు




**-జర్నలిస్టులపై దాడులు.. సెన్సార్‌షిప్పులు**
**జనవరి నుంచి 134 ఘటనలు**

**జై భీమ్ న్యూస్ (న్యూ ఢిల్లీ)**
సార్వత్రిక ఎన్నికలకు ముందు దేశంలో వాక్ స్వాతంత్ర్యానికి సంకెళ్లు పడ్డాయి. దీనికి సంబంధించి జనవరి-ఏప్రిల్ నెలల మధ్య 134 ఘటనలు చోటు చేసుకున్నాయని ఫ్రీ స్పీచ్ కలెక్టివ్ అనే సంస్థ ఓ నివేదికలో తెలిపింది. దీనిని బుధవారం ప్రచురించారు. వాక్ స్వాతంత్ర్యాన్ని అడ్డుకునేందుకు పాత్రికేయులు, విద్యావేత్తలు, యూట్యూబర్లు, విద్యార్థులు, ఇతరులపై వేధింపులు, దాడులు, అరెస్టులు, సెన్సార్‌షిప్పులు వంటి చర్యలకు పాల్పడ్డారు. చట్టపరమైన వేధింపులేగాక బెదిరించడం, ఇంటర్నెట్ కనెక్షన్లను తొలగించడం వంటి ఉదం తాలు కూడా జరిగాయి.

న్యూఢిల్లీ: ఈ ఏడాది ప్రారంభం నుండి ఏప్రిల్ వరకూ 34 మంది పాత్రికేయులపై దాడులు జరిగాయి. ఫిబ్రవరి 9న పూనేలో జరిగిన ఓ బహిరంగసభకు హాజరయ్యేందుకు హక్కుల కార్యకర్త విశ్వంభర్ చౌదరి, మానవ హక్కుల న్యాయవాది అశిం సరోడ్‌తో కలిసి బయలుదేరిన నిఖిల్ వాగ్లే అనే పాత్రికేయుడిని అల్లరిమూకలు వెంబడించి దాడి చేశాయి. జర్నలిస్టు కారుపై బీజేపీ కార్యకర్తలు గుంపులుగా దాడి చేసి ఇంకు చల్లి ధ్వంసం చేశారు. వాగ్లేపై దాడి జరగడానికి పది రోజుల ముందు ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో పది మంది పాత్రికేయులపై ఓ మూక దాడి జరిపింది. 2002లో నిర్మించిన మరియం మసీదును, అబ్దుల్ రజాక్ జకారియా మదర్సాను కూల్చివేసిన ఘటన తర్వాత ఆ ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొంది. అమృత్ విచార్ పత్రికకు చెందిన ఫొటో జర్నలిస్ట్ సంజరు కనేరాపై పదునైన ఆయుధంతో దాడి చేయడంతో ఆయన తలకు తీవ్ర గాయమైంది. ఆస్ట్రేలియా బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ (ఏబీసీ)కు చెందిన దక్షిణాసియా బ్యూరో చీఫ్ అవనీ దియాస్ సహా న్యూస్ మీడియాపై సెన్సార్‌షిప్ విధించిన ఘటనలు 12 జరిగాయి. దేశంలో రెండు సంవత్సరాల పాటు నివసించానని, తన రిపోర్టింగ్ గీత దాటినందున వీసా పొడిగింపు ఇవ్వబోమని బీజేపీ ప్రభుత్వం తేల్చి చెప్పడంతో విధిలేని పరిస్థితుల్లో దేశం విడిచి వెళ్లాల్సి వస్తోందని దియాస్ తెలిపారు. ఈ ఘటన జరగడానికి కొన్ని వారాల ముందు కెనడాకు చెందిన సిక్కు వేర్పాటువాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్యపై ఏబీసీ న్యూస్ సిరీస్ ప్రసారం చేయకుండా యూట్యూబ్ నిషేధం విధించింది. మొత్తంమీద జనవరి నుండి 46 సెన్సార్‌షిప్ ఘటనలు వెలుగు చూశాయి. ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన ఓ మతపరమైన కార్యక్రమం సందర్భంగా హింస, సెన్సార్‌షిప్ వంటి పలు ఘటనలు చోటుచేసుకున్నాయి. బాబ్రీ మసీదు విధ్వంసానికి సంబంధించిన పోస్టర్‌ను క్యాంపస్‌లో ప్రదర్శించినందుకు జనవరి 24న పూనే ఫిల్మ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన ఏడుగురు విద్యార్థులపై కేసులు పెట్టారు. అంతకు ముందు రోజే హిందూత్వ మూకలు క్యాంపస్‌లో ప్రవేశించి నినాదాలు చేశారు. 'బాబ్రీని, రాజ్యాంగ మరణాన్ని గుర్తుంచుకోండి' అని రాసి ఉన్న బ్యానర్‌ను దగ్ధం చేశారు. ఓ విద్యార్థిని సహా విద్యార్థి సంఘం నేతలపై దాడి చేశారు.'రామ్ కే నామ్' పేరిట నిర్మించిన డాక్యుమెంటరీ ప్రదర్శనను పలు రాష్ట్రాల్లో అడ్డుకున్నారు. టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్‌కు చెందిన దళిత విద్యార్థి, పీహెచ్‌డీ స్కాలర్ రాందాస్ ప్రిని శివానందన్‌ను రెండు సంవత్సరాల పాటు సస్పెండ్ చేయడానికి ఈ డాక్యుమెంటరీ ప్రదర్శన కూడా ఓ కారణమే.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# ప్రజ్వల్ రేవణ్ణ అత్యాచారానికి గురైన మహిళలకు రక్షణ కల్పించండి

**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

ప్రజ్వల్ రేవణ్ణ పెన్ డ్రైవ్ కేసులో హత్యాచారానికి గురైన మహిళల భద్రతపై ప్రభుత్వం సమాచారం అందించాలని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మోహన్ దాసరి డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలో విలేకరులతో మాట్లాడిన మోహన్ దాసరి.. దేశం చూసిన అతిపెద్ద సెక్స్ స్కాండల్ ఇదని అన్నారు. పెన్ డ్రైవ్‌లో దాదాపు 300 మందికి పైగా మహిళల వీడియోలు ఉన్నట్లు సమాచారం. మరి ఈ మహిళల పరిస్థితి ఏమిటి? ఈ మహిళలందరూ సురక్షితంగా ఉన్నారా? బెదిరింపులకు గురవుతున్నారో లేదో తెలియదని, ఓ వైపు సిట్ విచారణ చేస్తోందని, మహిళలందరి భద్రతపై హోంమంత్రి సమాచారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజ్వల్ రేవణ్ణ లైంగిక వేధింపుల పెన్ డ్రైవ్ వెలుగులోకి రావడంతో హత్యాచారానికి గురైన మహిళలు భయాందోళనకు గురవుతున్నా రు. బయటికి వచ్చి ధైర్యంగా మాట్లాడలేని పరిస్థితి. రాష్ట్ర మహిళా కమిషన్ అండగా ఉండి హత్యాచారానికి గురవుతున్న మహిళల్లో ధైర్యం నింపేందుకు కృషి చేయాలని, అప్పుడే ధైర్యంగా వచ్చి వారిపై జరుగుతున్న అఘాయిత్యాలపై మాట్లాడతారూ అని అన్నారు. ఉగ్రమ్ చిత్రంలో,




ఒక ప్రభావవం తమైన రాజకీయ నాయకుడి కుమారుడు తాను చూసిన స్త్రీలపై అత్యాచారం దుర్వి నియోగం చేస్తాడు. హాసన్‌లో కూడా ఇలాంటి ఘటనే జరిగే అవకాశం ఉంది. తన వద్దకు వచ్చిన మహిళలపై కూడా ప్రజ్వల్ రేవణ్ణ అత్యాచారానికి పాల్పడ్డాడ నడంలో సందేహం లేదు. రెండేళ్లు కాదు, గత 10 ఏళ్లుగా మహిళలు ఇలాగే దోపిడీకి గురవుతున్నారు. హోం మంత్రి జి. పరమేశ్వర్ తక్షణమే మహిళలకు భద్రత కల్పించాలని, సమాచారం అందించాలని, అప్పుడే మహిళల భద్రతపై ప్రజలకు నమ్మకం కలుగుతుందన్నారు.

# జిల్లాలో ప్రారంభమైన హోమ్ ఓటింగ్






**రాజన్న సిరిసిల్ల జిల్లా, జై భీమ్ న్యూస్:**

ఎనభై ఏళ్లకు పైబడిన వృద్ధులు, 40 శాతం వైకల్యం కలిగిన దివ్యాంగులకు ఇంటి వద్దే ఓటు వేసే సదుపాయంలోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో హోం ఓటింగ్ శుక్రవారం ప్రారంభమైంది. జిల్లాలో ఈ నెల 3వ తేదీ నుంచి 6వ తేదీ వరకు అధికారులు హోం ఓటింగ్‌కు అవకాశం కల్పించారు. ఎనభై ఏళ్లకు పైబడిన వృద్ధులు, 40 శాతంకు పైబడి వైకల్యం కలిగిన దివ్యాంగులకు ఇంటి వద్దే ఓటు వేసే సదుపాయాన్ని ఎన్నికల సంఘం కల్పించింది. జిల్లా పరిధిలోనీ వేములవాడ, సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఇంటి వద్ద నుంచి ఓటు వేసే అవకాశం వచ్చింది. ఒక్కో బృందంలో ప్రిసైడింగ్ అధికారి, సహాయ ప్రిసైడింగ్ అధికారి, మైక్రో ఆబ్జర్వర్, పోలీస్ అధికారి, వీడియో గ్రాఫర్ లు మొత్తం 5 మంది ఉంటారు. అధికారిక వాహనంలో వీరు ఇంటింటికీ ఎన్నికల సామగ్రితో వెళ్లి హోమ్ ఓటింగ్ అవకాశం కల్పిస్తారు. ఇంటి వద్ద సాధారణ పోలింగ్ కేంద్రం మాదిరి ఏర్పాటు చేస్తారు. అధికారులు ఓటరు ఇంటికి వెళ్లి ఓ తాత్కాలిక ఓటింగ్ కంపార్ట్మెంట్ ను ఏర్పాటు చేస్తారు. ఓటరు దానిలోకి లోకి వెళ్లి బ్యాలెట్ పేపర్ పైన తనకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేయాలి. ఆ తర్వాత బ్యాలెట్ పేపరును చిన్న కవరు (ఫామ్ 13బీ)లో ఉంచి ఎన్నికల అధికారికి ఇవ్వాలి. ఓటు ధ్రువీకరణ పత్రం ఫామ్ 13ఏ పైన సంతకం చేయాలి. ఆ రెండు ఫామ్‌లను పెద్ద కవరులో వేసి, ఓటును సీల్ చేస్తారు. సిరిసిల్ల నియోజకవర్గంలో 9 మంది దివ్యాంగులు, 51 మంది వృద్దులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

అలాగే వేములవాడ నియోజకవర్గంలో 215 మం ది దివ్యాంగులు, 62 మంది వృద్దులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**ఓటరు ఫెసిలిటెషన్ కేంద్రాల్లో..**

జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడలో ఏర్పాటు చేసిన ఓటరు ఫెసిలిటెషన్ కేంద్రా ల్లో ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సిరిసిల్ల గీతా నగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 35 మంది, వేములవాడలోని నూతన గ్రంథాలయ భవనంలో ఏర్పాటు చేసిన కేంద్రంలో 97మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# ఎండ తీవ్రతకు గురికాకుండా జాగ్రతలు పాటిద్దాం

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

వాతారణశాఖ వారి హెచ్చరికల ప్రకారం, జిల్లా కలెక్టర్ ఆదేశముల మేరకు ప్రజలు జిల్లాలో ఎండ తీవ్రత చాలా ఎక్కువగా ఉండటం, వడ గాలులు వల్ల "వడదెబ్బకు" గురయ్యే అవకాశం కలదని కావున ప్రజలందరూ తగిన జాగ్రతలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి సాంబశివ రావు ఒక ప్రకటనలో తెలిపా రు. వేసవికాలంలో వడ దెబ్బకు గురైన ప్పుడు ముఖ్యంగా శరీర ఉష్ణోగ్రత తీవ్రంగా పెరగడం, తీవ్రమైన తలనొప్పి, నాలుక ఎండి పోవడం, శరీరంలో నీటి శాతం కోల్పోవడం (తగ్గడం), మూత్రం గాఢ పసుపు రంగులో ఉండి మంట రావడం, పాక్షిక లేదా పూర్తి అపస్మారక స్థితిలోకి



వెళ్ళే అన్ని లక్షణాలు గాని లేక కొన్ని లక్షణాలు గాని కనిపిస్తాయని పేర్కొన్నారు. వడదెబ్బకు గురైన వ్యక్తిని వెంటనే నీడ గల ప్రదేశానికి చేర్చాలి, శరీరాన్ని చల్లని నీటిలో మంచిన గుడ్డతో తుడవాలి, ఎండ దెబ్బ తగిలిన వారికి ఉప్పు కలిపిన మజ్జిగ, చల్ల, కొబ్బరినీళ్లు, నిమ్మరసం, గ్లూకోజు, ఓఆర్ఎస్ ద్రావణాన్ని త్రాగించాలి, సత్వర చర్యల కొరకు 108 అత్యవసర సేవలను సంప్రదించాలి. ప్రథమ చికిత్స చేసిన తరువాత దగ్గరలో గల ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాలని, ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు బయట తిరగడం, ఆడటం చేయరాదు, తప్పనిసరి పరిస్థితులలో ఎండలోకి వెళితే గొడుగు, టోపీ, తెల్లని రుమాలు తప్పక ధరించాలి, తెల్లని నూలు వస్త్రాలు ధరించాలి, నీరు మరియు ఇతర ద్రవ పదార్థాలు వీలైనంత ఎక్కువగా తీసుకోవాలి, మత్తు పానీయాలు తీసుకోరాదు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, గర్భిణీ స్త్రీ లు, ఇతర అనారోగ్యంతో బాధపడేవారు వేసవి కాలంలో జాగ్రత్తగా ఉండాలని ఆయన తెలిపారు. అలాగే బయట పనికి వెళ్ళేవారు ఉదయం సాయంత్రం వేళలలో పనిచేసుకొని మధ్యాహ్నం విశ్రాంతి తీసుకోవాలన్నారు. ప్రతి ఆరోగ్య కేంద్రం, ఉప కేంద్రం, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో, గ్రామ పంచాయత్ లలో ఉచితంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో కలవు కావున అవసరం ఉన్నవారు ఉపయోగించుకో గలరని పైన తెలిపిన జాగ్రత్తలు పాటిస్తూ వడ దెబ్బకు గురి కాకుండా చూసుకో వాలని ఆయన తెలిపారు. ఎన్నికల విధులు, ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొనే వారు తగిన వ్యక్తి గత జాగ్రత్తలు తీసుకోవాలన్నారు

# రాజ్యాంగ పరిరక్షణ కోసం ఎన్నికల్లో కీలక పాత్ర పోషించాలి

**వరంగల్ జిల్లా, జై భీమ్ న్యూస్ :**

శివనగర్ సిపిఐ కార్యాలయం వద్దకా ఏఐవైఎఫ్ 65వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ వలి ఉల్లా ఖాద్రీ జండా ఎగురవేసి మాట్లాడుతూ నేటి యువత జాతీయ సమగ్రత కోసం పాటుపడాలని, మతతత్వ విద్వేషాలు రూపుమాపాలని, విద్య, వైద్యం, ఉపాది హక్కుల సాధన కోసం పోరాడాలని, ఏఐవైఎఫ్ నిరంతరం పోరాటాల్లో అగ్రభాగాన నిలుస్తుందన్నారు. నేటి పాలకులు స్వార్ధ రాజకీయాల కోసం యువతను చెడు మార్గంలో పయనించేలా చేస్తున్నారని, సమాజ బాధ్యతను నేర్పకుండా సమాజ అభివృద్ధి సాధించలేమన్నారు. ఈ తరుణంలోనే ఏఐవైఎఫ్ దేశ వ్యాప్తంగా పౌరులందరికి సమాన విద్య, వైద్యం అందించాలని, యువతకు ఉపాధి అవకాశాలు




కల్పించాలనే నినాదంతో ఉద్యమిస్తున్నామని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో మతోన్మాదం హెచ్చుమీరిందని, ఈ విధానాలు దేశ సమగ్రతను దెబ్బతీసేలా ఉన్నాయని, బీజేపీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ కాషాయ భావజాల విధానాలను పోకడలను ప్రజలపై రుద్దడానికి తీవ్ర దుష్ట ప్రయత్నాలు చేస్తున్నారని, ఈ చర్యలు శాస్త్రీయ దృక్పథం కలిగిన భారత పౌరులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. 65వ ఆవిర్భావ దినోత్సవాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో, మండలాల్లో, జిల్లా కేంద్రాల్లో ఘనంగా జెండా ఆవిష్కరణలు చేసి సదస్సులు నిర్వహించనున్నామని స్పష్టంచేశారు. అదేవిధంగా అని మాట్లాడుతూ ఇప్పుడు జరుగుతున్న ఎన్నికల్లో కూడా బిజెపికి వ్యతిరేకంగా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని అదేవిధంగా రాజ్యాంగాన్ని కాపాడాలని విద్యార్థులకు యువకులకు ప్రజలకు పిలిపించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి మస్కా సుధీర్ తో పాటు జగదీష్, సుమన్, సాయి ప్రశాంత్ పాల్గొన్నారు.


# మృతుడి కుటుంబానికి పరామర్శ



**జనగామ జిల్లా (జఫర్గఢ్),జైభీమ్ న్యూస్**

మండలం కేంద్రం లోని తీగరం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు గోనె సతీష్ తాతయ్య గోనె నరసయ్య మరణించినందున స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య తీగరంలోని నరసయ్య ఇంటిని సందర్శించి, గోనె నరసయ్య పార్థివదేహానికి పూల మాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షులు నూకల ఐలయ్య మండల నాయకులు ఇల్లందుల శ్రీనివాస్ ఎంపీటీసీ రాజేష్ సతీష్ మాజీ ఉపసర్పంచ్ అనిల్ కుమార్ అందుబాటులో ఉన్న ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, ముఖ్య నాయకులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# సుధీర్ కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



**జనగామ జిల్లా, జైభీమ్ న్యూస్**

మండల కేంద్రంలో జఫర్ ఘడ్ మండల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశంలో జనగామ ఎమ్మెల్యే, నియోజకవర్గ కో–ఆర్డినేటర్ పల్లా రాజేశ్వర్ రెడ్డితో కలిసి స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డా. తాటికొండ రాజయ్య పాల్గొని, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూమే 13, 2024 న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి వరంగల్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి డా. యం. సుధీర్ కుమార్ ను అత్యధిక మెజారిటితో గెలిపించాలని జఫర్ఘడ్ మండల ప్రజలను కోరుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను ఉధ్యేశించి ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క ఫ్రీ బస్సు తప్ప చేసింది ఏమీ లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు రుణమాఫీ లేదు, కళ్యాణ్ లక్ష్మీ లేదు, రైతు బంధు లేకుండా పోయింది అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కష్టార్జితంతోటి గెలిచిన నువ్వు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి చేతి గుర్తుమీద గెలవాలని కడియం శ్రీహరికి సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జైపాల్ రెడ్డి , ఆకుల కుమార్, మహేందర్ రెడ్డి , కడారి శంకర్, సోమిరెడ్డి, తాటికాయల వరుణ్, పెంతలా రాజకుమార్ మండల ముఖ్య నాయకులు, అన్ని గ్రామాల ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, అందుబాటులో ఉన్న ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీప్రతినిధులు, మహిళలు, యూత్ నాయకులు, సోషల్ మీడియా వారియర్స్, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, మరియు రాజన్న అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో పోలీస్ ఫ్లాగ్ మార్చ్



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వ హించడంలో భాగంగా స్థానిక పోలీసులతోపాటు సెంట్రల్ జోన్ పోలీసుల ఆధ్వర్యంలో మట్టేవాడ, ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్ కవాతు నిర్వహించారు . వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పాల్గొన్న ఈ కవాతు పోచమ్మమైదన్ నుంచి ప్రారంభమైన కవాతు మండిబజార్, చౌరస్తా, వరంగల్ రైల్వే స్టేషన్ వరకు కొనసాగింది. ఈ సంద ర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని, అర్బన్ ప్రజల ఓట్ల శాతం పెంచడంతో పాటు ఎన్నికల వేళ శాంతి భద్రతలపై ప్రజలకు నమ్మకం కలిగించేందుకు ఈ పోలీస్ కవాతు నిర్వహించడం జరిగిందని. ఈ కవాతులో మూడు కంపెనీల సిఆర్.పి. ఎస్, సివిల్, డిస్ట్రిక్ గార్డ్స్ పోలీసులు పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో డీసీపీ అబ్దుల్ భారీ, ట్రైనీ ఐపిఎస్ శుభం నాగ్, సీఆర్ పీఎఫ్ డిప్యూటీ కమాండెంట్ భగత్, ఏసీపీలు నందిరామ్ నాయక్, దేవేందర్ రెడ్డి, తిరుమల్ తో పాటు సెంట్రల్ జోన్ ఇన్స్ స్పెక్టర్లు ఎస్ఐలు ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఈసీ మార్గదర్శకలపై అవగాహన ఉండాలి




**కరీంనగర్ జిల్లా, జై భీమ్ న్యూస్**
మైక్రో అబ్జర్వర్ల శిక్షణకు ఎన్నికల పరిశీలకులు అమిత్ కటారితో కలిసి హాజరు ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలపై మైక్రో అబ్జర్వర్లకు పూర్తి అవగాహన ఉండాలని, ఈ మేరకు ఎన్నికల్లో జాగ్రత్తగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం కరీంనగర్ లోని జడ్పి సమావేశ మందిరంలో పార్లమెంట్ ఎన్నికల్లో పాల్గొనే మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఎన్నికల సాధారణ పరిశీలకులు ఐఏఎస్ అధికారి అమిత్ కటారియా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ ప్రారంభం నుంచి ఈవీఎంలు స్ట్రాంగ్ రూమ్ లకు చేరే వరకు జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. పోలింగ్ రోజున ఉదయమే మాక్ పోలింగ్ నిర్వహించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు అందరూ నడుచుకోవాలని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర చాలా కీలకమని తెలిపారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు అమిత్ కటారియా మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అందరూ సహకరించాలని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్లు అత్యుత్తమంగా పని చేయాలని సూచించారు. ఏదైనా సమస్య తలెత్తితే ఉన్నతాధికా రులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. మాస్టర్ ట్రైనర్లు మైక్రో అబ్జర్వర్ల విధులపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీధర్, ఎల్డీఎం ఆంజనేయులు, ఈవీఎంస్ నోడల్ అధికారి కిరణ్ ప్రకాష్, మాధవి, పలు అధికారులు, మైక్రో అబ్జర్వర్లు పాల్గొన్నారు.

# పిల్లల హాస్పటల్‌కి రూ.417 కోట్లు విరాళం



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్:**
అమెరికాలో స్థిర పడిన తెలుగుకుటుంబం గొప్ప మనసు చాటుకుంది. అమెరికాలో పిల్లల ఆస్పత్రి అభివృద్ధి కోసం రూ.417 కోట్లు విరాళం ఇచ్చింది. డా.పగిడిపాటి దేవయ్య-రుద్రమ్మ కుటుంబం తమ 50వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఈ విరాళాలు అందజేశారు. స్థానికంగా ఉన్నా సెయింట్ జోసఫ్ చిల్డ్రన్స్ హాస్పిటల్ ఫౌండేషన్‌కు రూ. 417కోట్లు (50మిలియన్ డాలర్లు) విరాళంగా అందజేశారు. డా. పగిడిపాటి కుటుంబ సభ్యులు సిద్ధార్థ, అమీ, రాహుల్, నేహా, సృజని, అర్జున్, ఇషాన్, ఆరియా, అరెన్?లు కూడా ఈ విరాళానికి తమవంతుగా సహకరించారు. ఈ విరాళం టంపాలో ఆరోగ్య సంరక్షణకు ఇప్పటి వరకు ఇచ్చిన అతిపెద్ద విరాళాల్లో ఒకటిగా చరిత్రలో నిలిచింది. పగిడిపాటి దేవయ్య వరంగల్ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్ గ్రామంలో ఒక నిరుపేద కుటుంబంలో జన్మించారు. 1970లో ఉస్మానియా యూనివర్సిటీలో ఎంబీబీఎస్ పూర్తి చేశారు. ఆ తర్వాత అమెరికాలో పీజీ ఫెలోషిప్ పూర్తిచేసిన దేవయ్య భారతదేశం గర్వించదగ్గ వైద్యుడిగా ఎదిగారు. దేవయ్య తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్, వరంగల్?లలో కంపెనీలు పెట్టి యువతకు ఉద్యోగ, ఉపాధి, వ్యాపార అవకాశాలు కల్పించారు. 35 సంవత్సరాలు అమెరికాలో ఉన్నపటికీ అమెరికా పౌరసత్వం తీసుకోలేదు. పేదలకు సేవా చేయాలనే ఉద్దేశంతో మదర్ థెరిసా హెల్పింగ్ హాండ్స్ అనే సంస్థను స్థాపించి ఎంతో మంది పేద వాళ్లకు దేవయ్య అండగా నిలిచారు.

# పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలి




**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్ :**
ఈ నెల 13వ తేదీన జరగనున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా పోలింగ్ కేంద్రాల వద్ద కనీస సదుపాయాల కల్పన త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జూమ్ మీటింగ్ ద్వారా జిల్లాలోని మండలాల ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఎంపీఓలు, సెక్టార్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వైద్యాధికారులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లతో పోలింగ్ కేంద్రాల వద్ద కనీస సదుపాయాల ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో తాగునీరు, విద్యుత్ లైట్లు, పారిశుద్ధ్య నిర్వహణ, షేడ్ నెట్ల ఏర్పాటు, ఫ్యాన్లు, పోలింగ్ సిబ్బందికి భోజన, వైద్య సేవలు, తదితర సదుపాయాల కల్పనపై అధికారులను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. మే 10 నాటికి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసి ఉంచాలని అన్నారు. ఈనెల 5వ తేదీ లోగా ఓటరు సమాచార చిటిల పంపిణీ వంద శాతం పూర్తి చేయాలని కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద వయోవృద్ధులు, దివ్యాంగులకు సరైన ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. వేసవి దృష్ట్యా పోలింగ్ కేంద్రాల వద్ద నీడ, త్రాగునీరు, వైద్య సేవలతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచాలన్నారు. సెక్టార్ అధికారులు పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లను పోలింగ్‌కు ముందే పరిశీలించాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ కౌసల్య దేవి, డిపిఓ కల్పన, డిఎంహెచ్వో డాక్టర్ వేంకట రమణ, ఇతర నోడల్ అధికారులు కలెక్టరేట్ పర్యవేక్షకులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోండి

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**
పోలింగ్ విధులు, ఎన్నికలకు సంబంధించిన ఇతర విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. హన్మకొండ ఆర్డీఓ కార్యాలయంలో, ఎల్ బి కళాశాలలో పోలింగ్ విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది కొరకు ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్లను శుక్రవారం కలెక్టర్ పరిశీలించారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలో ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ కేటాయింపు, అలెట్మెంట్ కౌంటర్లను కలెక్టర్ పరిశీలించి సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పోస్టల్ బ్యాలెట్ కేటాయింపు విషయాన్ని సరైన అవగాహనతో కొనసాగించాలని, వరంగల్ పార్లమెంట్ పరిధిలో ఉద్యోగులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వారి ఓటు హక్కును సమర్థవంతంగా వినియోగించడానికి వారికి తగు సూచనలు చేశారు. కలెక్టర్ స్వయంగా పోస్టల్ బ్యాలెట్ వినియోగించే 13బీ, 13 సి కవర్స్ పార్ట్ నెంబర్, సీరియల్ నెంబర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ విధుల్లో ఉన్న ఉద్యోగుల సౌకర్యార్థం వరంగల్ పార్లమెంట్ పరిధిలోని ఏడు సెగ్మెంట్లైనా స్టేషన్ఘన్పూర్ అసెంబ్లీ సెగ్మెంట్ ఉద్యోగుల కొరకు జిల్లా పరిషత్ హై స్కూల్ స్టేషన్ ఘన్పూర్ లో, పాలకుర్తి ఉద్యోగుల కొరకు టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ గర్ల్స్ జూనియర్ కాలేజ్ పాలకుర్తిలో, పరకాల వారికి ఆర్డీఓ ఆఫీస్ పరకాల్లో, పశ్చిమ అసెంబ్లీ సెగ్మెంట్ వారికి ప్రభుత్వ పాఠశాల హనుమకొండలో వరంగల్ తూర్పు ఉద్యోగులకు లాల్ బహదూర్ కాలేజ్ నందు, వర్ధన్నపేట అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని ఉద్యోగుల కొరకు వర్ధన్నపేట తహసిల్దార్ కార్యాలయంలో మామునూరు క్యాంపు లోని



జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో అదేవిధంగా భూపాలపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ ఉద్యోగులకు జెడ్ పి బాలికల ఉన్నత పాఠశాల భూపాలపల్లిలో ఫెసిలిటేషన్ సెంటర్ లను ఏర్పాటు చేసినట్లు, ఈరోజు నుండి మే 8వ తేదీ వరకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఎన్నికలలో విధులు నిర్వర్తించే ఉద్యోగులు విధిగా ఆయా నిర్దేశిత పోస్టల్ బ్యాలెట్ ఫిసిలిటేషన్ సెంటర్లలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. కలెక్టర్ వెంట ఏ ఆర్ ఓ వెంకన్న, నోడల్ అధికారులు అజిత్ రెడ్డి, తహసీల్దార్ విజయ్, ఇక్బాల్ తదితరులు ఉన్నారు.

# వినోద్ కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించండి



**రాజన్న సిరిసిల్ల, జై భీమ్ న్యూస్ :**
ఇల్లంతకుంట మండలం రహీంఖాన్ పేట గ్రామంలో కరీంనగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఇల్లంతకుంట మండల వైస్ ఎం.పి. పి సుదగోని శ్రీనాథ్ గౌడ్ , మాజీ సర్పంచ్ బిలవేణి పర్శరాములు , బీ ఆర్ ఎస్ నాయకులు ఈ సందర్భంగా శ్రీనాథ్ గౌడ్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ని భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.. పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతు వినోద్ కుమార్ అని అన్నారు.. 2014 నుండి 2019 వరకు 102 చర్చల్లో 550 కి పైగా అత్యధిక ప్రశ్నలు అడిగిన వ్యక్తి వినోద్ కుమార్ అని అన్నారు.కరీంనగర్ కి స్మార్ట్ సిటీ తెచ్చి వెయ్యి కోట్ల రూపాయలతో కరీంనగరాన్ని అభివృద్ధి చేసింది వినోద్ కుమార్ అని అన్నారు . కరీంనగర్ చుట్టూ జాతీయ రహదారులను తీసుకు వచ్చింది వినోద్ కుమార్ అని అన్నారు.. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం ని అన్ని విధాల అభివృద్ధి చేసే నాయకుడు వినోద్ కుమార్ అని అన్నారు. పని చేసే నాయకుడినే ప్రజలు ఎన్నుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బిలవేణి పర్శరాములు, గ్రామ శాఖ అధ్యక్షులు ఏనుగుల పర్శరాములు, నాయకులు బుచ్చిరెడ్డి, గాదె కనుకయ్య, కొమ్ము కనకయ్య, దాము అంజయ్య, చంద్రయ్య పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను అప్రమత్తంగా నిర్వహించాలి



**కరీంనగర్ జిల్లా, జై భీమ్ న్యూస్**
పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకునే ప్రక్రియను అప్రమత్తంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. శుక్రవారం కరీంనగర్లోని సెయింట్ ఆల్ఫోన్స్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకునే తీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని, ఎలాంటి తప్పిదాలు జరగకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. ఎన్నికల నిబంధనల మేరకు బ్యాలెట్ పత్రాలను జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. పీఓలు, ఏపీవోలు, ఓపివోలు, మైక్రో అబ్జర్వర్లు, అత్యవసర విధులు నిర్వర్తించే ఉద్యోగులు 8166 మంది, 5457 మంది పోలీస్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. మేరకు ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్లో అన్ని వసతులు కల్పించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీఓ కే మహేశ్వర్, పరిశ్రమల శాఖ జీఎం నవీన్ కుమార్, పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకై జీవితం అంకితం

**జనగామ జిల్లా, జై భీమ్ న్యూస్**
స్టేషన్ ఘన్‌పూర్‌లో బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి పంజా కల్పన పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా స్టేషన్ ఘన్పూర్‌లో ముమ్మరంగా ప్రచారాన్ని చేశారు. స్టేషన్ ఘనపూర్ ప్రజనికం ఘన స్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా కల్పన మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ నియోజవర్గ ప్రజా శ్రేయస్సుకై, ప్రజలతో మమేకమై, ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ ప్రజాభివృద్ధికోసం అహర్నిశలు పాటు పడతానని, పార్లమెంట్ ఎన్నికల్లో బీఎస్పీ పార్టీ గుర్తు అయిన ఏనుగు గుర్తుపై మీ అమూల్యమైన ఓట్లు వేసి నన్ను దీవించి ఆశీర్వదించి పార్లమెంటుకు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# అనుమానస్పద స్థితిలో ఎక్సైజ్ ఎస్ఐ మృతి

**రాజన్న సిరిసిల్ల జిల్లా జై భీమ్ న్యూస్**
ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ స్టేషన్ ఎస్ఐ కాళి ప్రసాద్(58) అనుమానాస్పదంగా శుక్రవారం మృతి చెందాడు. ఖమ్మం జిల్లాకు చెందిన ప్రసాద్ గత మూడు నెలల క్రితం ఎల్లారెడ్డిపేటకు బదిలీపై వచ్చారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో అద్దెకు ఉంటున్న ఇంట్లో మిగతజీవిగా పడి ఉన్నాడు. సమాచారం తెలుసుకున్న కుటుంబసభ్యులు ఘటన స్థలానికి వస్తున్నట్లు సమాచారం. మృతికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# 'బోయింగ్' లోపాలను బయటపెట్టిన ప్రజావేగు అనుమానాస్పద మృతి

**జై భీమ్ న్యూస్ డెస్క్:**

ప్రముఖ విమానాల తయారీ సంస్థ బోయింగ్‌కు చెందిన 737 మ్యాక్స్ విమానాల్లో లోపాలు బయటపెట్టిన ప్రజావేగు జాషువా డీన్ (45) అనుమానాస్పదంగా మరణించారు. బోయింగ్ సప్లయర్ అయిన స్పిరిట్ ఏరో సిస్టమ్స్‌లో గతంలో క్వాలిటీ ఆడిటర్‌గా వ్యవహించిన డీన్.. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఎదురవడంతో రెండు వారాల క్రితం అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరారు. ఆరోగ్యం క్షీణించడంతో ఎక్మో కూడా అందించారు. అయినా ఫలితం లేకపోయింది. ఇన్‌ఫెక్షన్ వేగంగా విస్తరించడం వల్ల ఆయన మరణించారు. బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానాల్లో లోపాలు బయటపెట్టిన జాన్ బార్నెట్ ఆత్మహత్యకు పాల్పడిన రెండు నెలలకే ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. బోయింగ్‌కు చెందిన 737 మ్యాక్స్ విమానాల తయారీలో లోపాలను స్పిరిట్ సంస్థ పట్టించుకోవడం లేదని డీన్ ఆందోళన వ్యక్తం చేశారు. విమాన లోపాలను బయటకు వెల్లడించారన్న కారణంతో ఆయన్ను గతేడాది ఏప్రిల్‌లో ఉద్యోగ బాధ్యతల నుంచి తప్పించారు. మరోవైపు బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ తయారీలో ప్రమాణాలు పాటించడం లేదంటూ బెర్నాట్ కూడా సంబంధిత సమాచారాన్ని బహిర్గతం చేశారు. లోపాలు బయటపెట్టినందుకు దావా కూడా ఎదుర్కొన్నారు. దాదాపు 32 ఏళ్ల పాటు బోయింగ్‌లో పని చేసిన ఆయన 2017లో రిటైర్ అయ్యారు. ఈ ఏడాది మార్చి 9న బెర్నాట్ తనంతట తానే గాయపరుచుకుని




ఆత్మహత్యకు పాల్పడ్డారు.విమానాల్లో లోపాలు బయట పెట్టిన ఇద్దరు ఉద్యోగులపై బోయింగ్ పగబట్టిందంటూ రెండేళ్ల క్రితమే బోయింగ్‌కు చెందిన ఒక యూనియన్ ఆరోపించింది. ఈ క్రమంలో వరుస ఉదంతాలు జరగడం గమనార్హం. మరోవైపు గతంలో బోయింగ్ ఇంజినీర్‌గా పనిచేసిన మరో ప్రజావేగు సామ్ సలేపూర్ ఇటీవల అమెరికా సెనేట్‌లో పలు కీలక విషయాలను బయటపెట్టాడు. ఉత్పత్తి అవరోధాలను అధిగమించడానికి బోయింగ్ కంపెనీ షార్ట్‌కట్ మార్గాన్ని ఎంచుకుంటోందని పేర్కొన్నాడు.

# జర్మనీలో భారీ వర్షం

**జై భీమ్ న్యూస్ డెస్క్:**

జర్మనీని వరదలు ముంచెత్తుతున్నాయి. ఉరుములతో కూడిన భారీ వర్షం కురుస్తుండటంతో అక్కడి రోడ్లు, ఇండ్లు జలమయమయ్యాయి. దీంతో ప్రజలు జలదిగ్బంధంలో చిక్కుకొని అవస్థలు పడుతున్నారు. నిత్యావసర వస్తువులు అందక.. చాలా చోట్ల ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. అధికారులు రంగంలోకి దిగి సహాయకచర్యలు చేపట్టారు. వరదలో చిక్కుకున్న ఇండ్లను ఖాళీ చేయిస్తున్నారు. మరోవైపు అగ్నిమాపక సిబ్బంది, రెడ్‌క్రాస్ రంగంలోకి దిగి సహాయ సహకారాలు అందిస్తున్నారు. బిసింగర్ మార్కెట్ చౌరస్తాలో మీటరు ఎత్తులో వరదనీరు నిలిచిపోయింది. ఇక గుటెన్‌బర్గ్ కిండర్ గార్డెన్ ఎదుట ఉన్న నిర్మాణ స్థలం వరద ధాటికి కొట్టుకుపోయింది. ఇక పలు ప్రాంతాల్లో రోడ్లు పూర్తిగా కొట్టుకుపోయాయి. వాహనాలన్నీ ఒక దగ్గరు పోగుపడ్డాయి. వరదలు కారణంగా పలు రోడ్లు మూసివేసినట్లు అధికారులు తెలిపారు. ఇదిలా ఉంటే బాడెన్-వుర్టెంబర్గ్‌లో ప్రజలు కార్లలో చిక్కుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఎవరైనా చనిపోయారా ? ఎంత నష్టం జరిగింది అన్న విషయం ఇంకా తెలియలేదు. నీళ్లు తగ్గితేనే గానీ.. అధికారులు అంచనా వేయలేరు. ప్రస్తుతం సహాయ చర్యలు కొనసాగుతున్నాయి.

# ఐక్యరాజ్య సమితిలో పాలస్తీనాకు సభ్యత్వం

**జై భీమ్ న్యూస్ డెస్క్:**

ఐక్యరాజ్య సమితిలో పూర్తి స్థాయి సభ్యత్వం కోసం పాలస్తీనా చేస్తున్న ప్రయత్నాలు పున:పరిశీలించబడతాయని, ఒక సభ్యురాలిగా మారేందుకు జరుగుతున్న ప్రయత్నాలు ఫలిస్తాయని భారత్ ఆశాభావం వ్యక్తం చేసింది. గత నెలలో ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి ముసాయిదా తీర్మానాన్ని అమెరికా వీటో చేసింది. తీర్మానానికి అనుకూలంగా 12 ఓట్లు రాగా, స్విట్జర్లాండ్, బ్రిటన్ గైర్హాజరయ్యాయి. తీర్మానం ఆమోదించబడాలంటే అనుకూలంగా 9 ఓట్లు రావాలి, శాశ్వత సభ్య దేశాలైన చైనా, ఫ్రాన్స్, రష్యా, బ్రిటన్, అమెరికాల్లో ఏదీ వీటో చేయకూడదు. రెండు దేశాల ఏర్పాటే పాలస్తీనా సమస్యకు పరిష్కారమార్గమని భారత్ భావిస్తూ వస్తోందని, అందుకు అనుగుణంగా తగు సమయంలో పాలస్తీనా ప్రయత్నం ఫలించి పూర్తిస్థాయి సభ్యురాలిగా మారాలని కోరుకుంటున్నట్లు ఐక్యరాజ్య సమితిలో భారత్ శాశ్వత ప్రతినిధి రుచిరా కాంభోజ్ చెప్పారు. ప్రస్తుతం పాలస్తీనా సభ్య దేశం కాని పరిశీలకురాలి హెూదాలో వుంది. 2012లో జనరల్ అసెంబ్లీ దీన్ని మంజూరు చేసింది. దీనివల్ల ఐక్యరాజ్య సమితిలో జరిగే కార్యకలాపాల్లో పాలస్తీనా పాల్గొనగలదు, కానీ తీర్మానాలపై ఓటు వేయలేదు. సురక్షితమైన సరిహద్దులతో కూడిన, స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలతో కూడిన పాలస్తీనాలో ప్రజలు జీవించాలని భారత్ కోరుకుంటోందన్నారు. ఈ శాశ్వత పరిష్కారాన్ని సాధించే దిశగా ప్రత్యక్ష శాంతి చర్చలు సాధ్యమైనంత త్వరగా పునరుద్ధరించబడాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.

# వాక్ స్వాతంత్ర్యానికి సంకెళ్లు

**న్యూఢిల్లీ, జై భీమ్ న్యూస్ :**

సార్వత్రిక ఎన్నికలకు ముందు దేశంలో వాక్ స్వాతంత్ర్యానికి సంకెళ్లు పడ్డాయి. దీనికి సంబంధించి జనవరి, ఏప్రిల్ నెలల మధ్య 134 ఘటనలు చోటుచేసుకున్నాయని ఫ్రీ స్పీచ్ కలెక్టివ్ అనే సంస్థ ఓ నివేదికలో తెలిపింది. దీనిని బుధవారం ప్రచురించారు. వాక్ స్వాతంత్ర్యాన్ని అడ్డుకునేందుకు పాత్రికేయులు, విద్యావేత్తలు, యూట్యూబర్లు, విద్యార్థులు, ఇతరులపై వేధింపులు, దాడులు, అరెస్టులు, సెన్సార్‌షిప్పులు వంటి చర్యలకు పాల్పడ్డారు. చట్టపరమైన చర్యలు తీసుకోవడం, బెదిరించడం, ఇంటర్నెట్ కనెక్షన్లను తొలగించడం వంటి ఉదంతాలు కూడా జరిగాయి. ఈ ఏడాది ప్రారంభం నుండి ఏప్రిల్ వరకూ 34 మంది పాత్రికేయులపై దాడులు జరిగాయి. ఫిబ్రవరి 9న పూనేలో జరిగిన ఓ బహిరంగసభకు హాజరయ్యేందుకు హక్కుల కార్యకర్త విశ్వంభర్ చౌదరి, మానవ హక్కుల న్యాయవాది అశిం సరోడ్‌తో కలిసి బయలుదేరిన నిఖిల్ వాగ్లే అనే పాత్రికేయుడిని అల్లరిమూకలు వెంబడించి దాడి చేశాయి. జర్నలిస్టు కారుపై బిజెపి కార్యకర్తలు గుంపులుగా దాడి చేసి ఇంకు చల్లి ధ్వంసం చేశారు. వాగ్లేపై దాడి జరగడానికి పది రోజుల ముందు ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో పది మంది పాత్రికేయులపై ఓ మూక దాడి జరిపింది. 2002లో నిర్మించిన మరియం మసీదును, అబ్దుల్ రజాక్ జకారియా మదర్సాను కూల్చివేసిన ఘటన తర్వాత ఆ ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొంది. అమృత్ విచార్ పత్రికకు చెందిన ఫొటో జర్నలిస్ట్ సంజరు కనేరాపై పదునైన ఆయుధంతో దాడి చేయడంతో ఆయన తలకు తీవ్రమైన గాయమైంది. ఆస్ట్రేలియా బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ (ఏబీసీ)కు చెందిన దక్షిణాసియా బ్యూరో చీఫ్ అవనీ దియాస్ సహా న్యూస్ మీడియాపై సెన్సార్‌షిప్ విధించిన ఘటనలు 12 జరిగాయి.

# గాజా సంఘీభావ శిబిరాలపై ఉక్కుపాదం



**జై భీమ్ న్యూస్ డెస్క్:**

గాజాకు సంఘీభావంగా అమెరికాలోని డజనుకుపైగా విశ్వవిద్యాలయాల్లో గుడారాలు వేసుకుని గత రెండు వారాలుగా శాంతియుతంగా ఉద్యమిస్తున్న విద్యార్థులపై బైడెన్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. మొన్న కొలంబియా యూనివర్సిటీ, నిన్న న్యూయార్క్ యూనివర్సిటీ సిటీ కాలేజి, నేడు కాలిఫోర్నియా యూనివర్సిటీతో సహా పలు వర్శిటీ కేంపస్‌లపై పోలీసులు దాడి చేసి వందలాది మంది విద్యార్థులను, ప్రొఫెసర్లను, అకడమిక్ కమ్యూనిటీ సిబ్బందిని అరెస్టు చేశారు. కొంత మందిని యూనివర్సిటీ యాజమాన్యాలు సస్పెండ్ చేశాయి. కేంపస్‌లలో పూర్తి లాక్‌డౌన్ ప్రకటించాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకే యూనివర్సిటీ యాజమాన్యాలు ఈ దమనకాండకు పూనుకున్నాయనేది స్పష్టం. .విద్యార్థుల నిరసన శిబిరాలను పోలీసులు ధ్వంసం చేశారు. మాడిసన్‌లోని విస్కాన్సిన్ యూనివర్శిటీలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. గత రెండు రోజుల్లో 400 మందిని అరెస్టు చేశారు. మన్‌హటన్‌లోని రెండు యూనివర్సిటీలపై పోలీసులు బుధవారం అర్ధ రాత్రి దాడి చేసి నానా బీభత్సం సృష్టించారు. కొలంబియా యూనివర్సిటీపై దాడి చేసిన 24 గంటల్లోనే మిగతా యూనివర్సిటీలపై పెద్దయెత్తున పోలీసులు విరుచుకుపడ్డారు. గేట్ల పై నుంచి దూకి,, పిప్పర్ స్ప్రేను ప్రయోగించి విద్యార్థులను ఈడ్చుకెళ్లారు. కొలంబియా వర్సిటీలో శిబిరాలను పోలీసులు తొలగించడంతో విద్యార్థులు నిచ్చెనల ద్వారా పైకెక్కి కేంపస్‌లోని హామిల్టన్ హాల్ రెండో అంతస్తును ఆక్రమించుకున్నారు. ఆ హాలుకు గాజాలో ఇజ్రాయిలీ దళాల చేతిలో హతుడైన బాలుని స్మృతి చిహ్నంగా హింద్ హాలు అని నామకరణం చేశారు. గాజాలోమారణ హెూమం ఆపాలని, ఈ మారణ కాండతో ప్రమేయమున్న ఆయుధ కంపెనీల పరిశోధనలకు అమెరికన్ యూనివర్సిటీ నిధుల మళ్లింపును తక్షణమే నిలిపివేయాలన్న తమ డిమాండ్లపై చర్చల్లో యాజమాన్యం మోసపూరితంగా వ్యవహరించినందుకు సమాధానమే ఈ హాలు ఆక్రమణ అని వారు ప్రకటించారు..సిటీ కాలేజీలోనూ పోలీసులకు విద్యార్థులు, ప్రొఫెసర్ల నుంచి గట్టి ప్రతిఘటన ఎదురైంది. విద్యార్థులపై దాడిని నిరసిస్తూ కేంపస్ వెలుపల పౌర సమాజం ప్రదర్శనలు నిర్వహించింది. న్యూయార్క్ సిటీ కాలేజీలో విద్యార్థులకు సంఘీభావంగా జరిగిన ప్రదర్శనలో నిర్వాహకులు మాట్లాడుతూ మిస్టర్ మేయర్ ఎరిక్ ఆడమ్స్ మీరు ఎంతగా నిర్బంధాన్ని ప్రయోగించినా పాలస్తీనాకు సంఘీభావంగా సాగిస్తున్న ఈ పోరాటాన్ని ఆపడం మీ తరం కాదు అని హెచ్చరించారు. మేడే రోజున అమెరికాలోని చాలా నగరాల్లో కార్మికులు వీధుల్లోకి వచ్చి గాజాకు సంఘీభావం ప్రకటించారు.. మరో వైపు కాలిఫోర్నియా, లాస్ ఏంజెల్స్ యూనివర్సిటీల్లో యూదు దురహంకారులు కొందరు ఎదురు దాడికి దిగారు.

# మోడీ పదేపదే అబద్ధాలు చెబుతున్నారు

**న్యూఢిల్లీ, జై భీమ్ న్యూస్ :**



మోడీ తన ప్రసంగాల్లో పదేపదే అబద్ధాలు చెబుతున్నారని, అసత్యాలు వెయ్యిసార్లు పలికినా నిజాలు కావని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. గురువారం ఆయన మోడీకి రాసిన లేఖను ట్విట్టర్ (ఎక్స్) ద్వారా ప్రజలతో పంచుకున్నారు. ప్రధాని హెూదాకు తగినట్టుగా భాష మాట్లాడాలని సూచించారు. మోడీ, బిజెపి నేతలు నిరాశ, నిస్పృహలో ఉన్నట్లు తెలిపారు. కాంగ్రెస్ అవినీతి, అబద్ధాలు, మాపియా, కుటుంబపాలన, ఓటు బ్యాంక్ రాజకీయాలు అనే వాటిపై నడుస్తోందన్న మోడీ వ్యాఖ్యలను ఆయన ఖండించారు. 1947 నుంచి రిజర్వేషన్లను వ్యతిరేకించేది ఆర్‌ఎస్‌ఎస్, బిజెపినే అని అందరికీ తెలుసన్నారు. ఆర్టికల్ 16 ప్రకారం జనాభా ప్రాతిపదికన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించడాన్ని మీరు ఎందుకు వ్యతిరేకిస్తున్నారని ప్రశ్నించారు. మీ విధానాలు, ప్రచార ప్రసంగాల పట్ల ప్రజలు ఉత్సాహంగా లేరని ఆయన తెలిపారు. పెరుగుతున్న నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి సమస్యలపై మాట్లాడకుండా విద్వేషపూరిత ప్రసంగాలు చేస్తున్నారని ఖర్గె విమర్శించారు. గత పదేళ్లలో మీ ప్రభుత్వ పనితీరుపై ఓట్లు అడగాలని ఆయన కోరారు. మీ నాయకులు మహిళలపై చేస్తున్న అకృత్యాలపై మాట్లాడాలన్నారు. మా మేనిఫెస్టోను యువత, మహిళలు, రైతులు, కార్మికులు పేదవారికి న్యాయం చేయడానికే తయారు చేశామని ఆయన పేర్కొన్నారు.

# జెడిఎస్ నేత హెచ్.డి. రేవణ్ణపై కిడ్నాప్ కేసు



**జై భీమ్ న్యూస్ డెస్క్:**

కర్ణాటకలో జెడి(ఎస్) నేత హెచ్.డి. రేవణ్ణపై కేసు నమోదైంది. లోక్‌సభ ఎన్నికల్లో ఎన్‌డిఎ అభ్యర్థి, తన కుమారుడు ప్రజ్వల్ రేవణ్ణ లైంగిక వేధింపులకు పాల్పడిన బాధితురాలిలో ఒకరిని కిడ్నాప్ చేసినట్లు ఆయనపై పోలీసులు ఎఫ్‌ఐఆర్‌లో పేర్కొన్నారు. బాధితురాలు గతంలో హెచ్‌డి రేవణ్ణ ఇంట్లో పనిమనిషిగా ఆరేళ్ల పాటు పనిచేసిందని, ప్రజ్వల్ రేవణ్ణ ఆమెపై అత్యాచారానికి పాల్పడినట్లు ఇటీవల విడుదలైన వీడియోల్లో ఉందని పోలీసు వర్గాలు తెలిపాయి. కిడ్నాపైన మహిళ ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. తనపై అత్యాచారానికి పాల్పడిన ప్రజ్వల్ రేవణ్ణకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పకుండా అడ్డుకునేందుకు ఆమెను కిడ్నాప్ చేశారని పోలీసులు తెలిపారు. బాధితురాలి కుమారుడు గురువారం సాయంత్రం మైసూరు జిల్లాలోని కె.ఆర్. నగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఏప్రిల్ 29న కె.ఆర్. నివాసి అయిన సతీష్ బాబన్న ఆమెను బలవంతంగా హెచ్.డి. రేవణ్ణ నివాసానికి తీసుకెళ్లారని, అప్పటి నుండి కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు. పోలీసులకు ఎలాంటి సమాచారం ఇవ్వవద్దని ఏప్రిల్ 26న కూడా తమ ఇంటికి వచ్చి తన తల్లిదండ్రులను బెదిరించారని తెలిపారు. గతంలో ఆరేళ్ల పాటు తన తల్లి హెచ్.డి. రేవణ్ణ ఇంట్లో పనిచేశారని, మూడేళ్ల క్రితం గ్రామానికి తిరిగి వచ్చారని అన్నారు. హెచ్.డి. రేవణ్ణ ఆదేశాల మేరకు సతీష్ బాబన్న తన తల్లిని కిడ్నాప్ చేశారని, ఆమె ప్రాణాలకు ముప్పు ఉందని పేర్కొన్నారు. తన తల్లిని రక్షించాలని, వారిద్దరిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరుతున్నాను అని ఫిర్యాదుదారు తెలిపారు.

# మీసం పెంచారని 80 మంది కార్మికులపై వేటు

**న్యూఢిల్లీ, జై భీమ్ న్యూస్ :**

హిమాచల్‌ప్రదేశ్‌లోని సోలన్ జిల్లాలో ఓ కంపెనీ యాజమాన్యం విచిత్ర కారణంతో కార్మికులను ఉద్యోగం నుంచి తీసేసింది. వివరాల్లోకి వెళ్లితే.. పర్వానూ పారిశ్రామిక ప్రాంతంలో ఓ పార్మా కంపెనీ కొన్నాళ్ల క్రితం మీసం, గడ్డం పెంచారని 80 మంది కార్మికులను ఉద్యోగం నుంచి తీసేసింది. దీంతో ఆ కార్మికులు సమ్మె బాట పట్టారు. ఈ క్రమంలో కంపెనీ యాజమాన్యం కార్మికులతో చర్చలు జరిపింది. గడ్డం, మీసం తీసేస్తేనే విధుల్లోకి తీసుకుంటామని షరతు పెట్టింది. కార్మికులు తొలుత ఆ షరతుకు అంగీకరించలేదు. తర్వాత యాజమాన్యం షరతుకు అంగీకరించి గడ్డం, మీసం తీసేశారు. అయినా వారిని ఆ కంపెనీ విధుల్లోకి తీసుకోలేదు. ఈ క్రమంలో కార్మికులు హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు,



పర్వానూ లేబర్ కమిషనర్, సోలన్ జిల్లా కలెక్టర్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో పర్వానూ లేబర్ ఇన్‌స్పెక్టర్ లలిత్ ఠాకుర్ కంపెనీని సందర్శించి యాజమాన్యం, కార్మికుల మధ్య సయోధ్యను కుదిర్చేందుకు ప్రయత్నించారు. ఉద్యోగుల తొలగింపు ఘటన నిజమని తేలితే కంపెనీపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ మన్మోహన్ శర్మ స్పష్టం చేశారు.

# వృద్ధులకు ఆరోగ్య బీమాలో భారత్ వెనుకబాటు

**జై భీమ్ న్యూస్ డెస్క్:**

వృద్ధులకు ఆరోగ్య బీమా విషయంలో భారత్ వెనుకబడి ఉందని, ఆసియా పసిఫిక్ దేశాల్లోనే అత్యంత పేలవ ప్రదర్శన కనబరుస్తుందని ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ఏడీబీ) గురువారం తన నివేదికలో విమర్శించింది. భారత్‌లో వృద్ధులకు ఆరోగ్య బీమాను మరింత విస్తరించాలని, అలాగే.. వేగంగా పెరుగుతున్న వృద్ధుల అవసరాలను తీర్చడానికి స్థిరమైన వృద్ధిని కొనసాగించాల్సిన అవసరం ఉందని ఏడీబీ నివేదిక స్పష్టం చేసింది. 'ఏజింగ్ వెల్ ఇన్ ఆసియా' పేరుతో విడుదల చేసిన నివేదికలో ఏడీబీ ఈ విషయాలను వెల్లడించింది. ఒకవైపు దక్షిణ కొరియా, థాయిలాండ్ దేశాలు అందరికీ ఆరోగ్య బీమాను సాధించగా, మరొకవైపు భారత్ వృద్ధుల్లో 21 శాతం మందికి మాత్రమే ఆరోగ్య బీమాతో దిగువ స్థానంలో ఉందని నివేదిక విమర్శించింది. ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలు అట్టడుగు ప్రజలకు నగదు రహిత ఆరోగ్య సంరక్షణను అందించడం ప్రారంభించి ఆరోగ్య కవరేజ్‌ను కొంత మెరుగు పరిచాయని ఏడీబీ సీనియర్ ఆర్థికవేత్త ఐకో కిక్కావా అన్నారు. అయితే ఇలాంటి పథకాలను మరింతగా విస్తరించాలని చెప్పారు. అలాగే, 60 ఏండ్లు దాటిన వారిని ఉత్పాదకలో భాగం చేసిన దేశాలకు మంచి ప్రయోజనం కనిపిస్తుందని చెప్పారు. అయితే దీనిని సాధించడానికి వృద్ధుల శారీరక, క్రియాత్మక సామర్థ్యాన్ని మెరుగుపర్చే సేవలను విస్తరించడం చాలా కీలకమని అన్నారు.2031-40లో వృద్ధాప్య జనాభా కారణంగా భారత దేశ ఆర్థిక వృద్ధి ఎలాంటి ప్రభావానికి గురికాదని, ఎందుకంటే అప్పటికే దేశంలో తగినంత యువ జనాభా ఉంటుందని నివేదిక స్పష్టం చేసింది. నివేదిక ప్రకారం 2050 నాటికి ఆసియా పసిఫిక్‌లో 60 ఏండ్లు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వారి జనాభా సుమారు 200 కోట్లకు చేరుకుంటుంది (ఇప్పుడు ఉన్న జనాభాకు రెట్టింపు). లేదా మొత్తం జనాభాలో నాలుగింట ఒక వంతు. దీంతో పెన్షన్, సంక్షేమ కార్యక్రమాలు, ఆరోగ్య సంరక్షణ సేవలను గణనీయంగా పెంచాల్సి ఉంటుంది. అలాగే ఇదే సమయంలో ఆయా దేశాలు వృద్ధుల ఉత్పాదక శక్తి కారణంగా స్థూల జాతీ యోత్పత్తి సగటను 0.9 శాతం పెంచుతుందని ఏసీబీ ప్రధాన ఆర్థిక వేత్త ఆల్బర్ట్ పార్క్ చెప్పారు. ఆస్తుల నుంచి వచ్చే ఆదాయం, పదవీ విరమణ తరువాత వచ్చే ప్రయోజనాలు వినియోగ అవసరాలను తీర్చగలిగితే ఒక వ్యక్తిని వృద్ధాప్యానికి ఆర్థికంగా సిద్ధంగా ఉన్నట్లు పరిగణిస్తారు.

## ప్రభాస్ హీరోయిన్‌ను

# పట్టేసిన సిద్దు?



**జై భీమ్ న్యూస్, సినిమా :**

సిద్దు జొన్నలగడ్డ.. గత కొంతకాలం నుంచి టాలీవుడ్ ఇండస్ట్రీలో మారుమోగిపోతున్న పేరు. బిజెపిలో అనే సినిమాను తీసి సెన్సేషనల్ విజయాన్ని సొంతం చేసుకున్నాడు సిద్ధ జొన్నలగడ్డ.అప్పటివరకు మిగతా హీరోల సినిమాలలో చిన్నచితక పాత్రలు మాత్రమే చేసుకుంటూ వచ్చిన సిద్దు.. ఇక డీజే టిల్లు మూవీతో క్రేజీ హీరోగా మారిపోయాడు. యూత్ అందరిలో విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు అని చెప్పాలి. అయితే తనకు కలిసి వచ్చిన డీజే టిల్లు సినిమాకి సీక్వెల్ తీసి మరోసారి బ్లాక్ బస్టర్ కొట్టాడు. టాలీవుడ్ చిత్ర పరిశ్రమలో 100 కోట్ల వసూళ్లు సాధించిన హీరోగా మారిపోయాడు సిద్దు జొన్నలగడ్డ. ఇక ఇటీవల విడుదలైన టిల్లు స్క్వేర్ అనే సినిమాలో సిద్దు జొన్నలగడ్డ సరసన అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్గా నటించింది. ఏకంగా బోల్డ్ పాత్రల్లో కూడా అద్భుతంగా నటించి ప్రేక్షకులను సర్ ప్రైజ్ చేసింది ఈ ముద్దుగుమ్మ. అయితే ఇప్పుడు టిల్లు స్క్వేర్ సినిమా కూడా సూపర్ హిట్ కావడంతో ఇక టిల్లు క్యూబ్ అనే మూవీ తీసేందుకు రెడీ అవుతున్నాడు. ఇక ఈ సినిమాపై కూడా భారీ రేంజ్ లోనే అంచనాలు ఉన్నాయి అన్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమాలో ఎవరు హీరోయిన్ గా సెలెక్ట్ అవుతారు అన్నది హాట్ టాపిక్ గా మారిపోయింది. అయితే టిల్లు క్యూబ్ మూవీ కోసం అటు సిద్దు జొన్నలగడ్డ ఒక స్టార్ హీరోయిన్ పట్టేశాడు అనేది తెలుస్తుంది. టాలీవుడ్ చిత్ర పరిశ్రమలో మహేష్ బాబు, రామ్ చరణ్, అల్లు అర్జున్, తారక్, ప్రభాస్ లాంటి టాప్ హీరోలతో నటించిన పూజ ఇక సిద్దు జొన్నలగడ్డ సరసన టిల్లు క్యూబ్ మూవీలో నటించబోతున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ విషయంపై ఇప్పటికే చర్చలు జరపగా.. పూజ ఓకే చెప్పేసిందట. త్వరలోనే ఈ విషయంపై అఫీషియల్ ప్రకటన కూడా రాబోతుంది అన్నది తెలుస్తుంది.

## బతుకుతానని అస్సలు

# అనుకోలేదు

**జై భీమ్ న్యూస్, సినిమా :**



సాధారణంగా సినీ సెలబ్రిటీలకు సంబంధించిన ప్రొఫెషనల్ లైఫ్ తెరిచిన పుస్తకం లాంటిది. ఇక ఏ సినిమా చేస్తున్నారో.. ఏ సినిమా నుంచి తప్పుకున్నారు అన్న విషయం ఎప్పటికప్పుడు అభిమానులకు తెలుస్తూనే ఉంటుంది. అందుకే ప్రొఫెషనల్ లైఫ్ కంటే పర్సనల్ లైఫ్ గురించి తెలుసుకునేందుకు అటు అభిమానులు అందరూ కూడా తెగ ఆసక్తిని కనబరుస్తూ ఉంటారు అన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఇక సినిమా హీరో హీరోయిన్లకు సంబంధించి ఏదైనా పర్సనల్ విషయం ఇంటర్నెట్ లోకి వచ్చింది అంటే చాలు అది తెగ హాట్ టాపిక్ గా మారిపోతూ ఉంటుంది. ఇక ఈ మధ్యకాలంలో అయితే ఎంతో మంది హీరోయిన్లు తమ పర్సనల్ విషయాలను కూడా సోషల్ మీడియాలో అభిమానులతో పంచుకోవడానికి ఎక్కడ వెనకడుగు వేయడం లేదు. ఈ క్రమంలోనే కొన్ని కొన్ని సార్లు సినీ సెలబ్రిటీలు చెప్పే విషయాలు హాట్ టాపిక్ గా మారిపోతూ ఉంటాయ్. ఇక కొంతమంది అయితే ఏకంగా తమ ఆరోగ్య సమస్యల గురించి కూడా అభిమానులతో పంచుకోవడం లాంటివి చేస్తూ ఉన్నారు అని చెప్పాలి. అయితే ఇటీవల బాలీవుడ్ సీనియర్ హీరోయిన్ మనీషా కోయిరాల ఇక తాను అనారోగ్య సమస్యలతో ఎదుర్కొన్న చేదు అనుభవాల గురించి ఇటీవల చెప్పుకు వచ్చింది. కనీసం తాను బ్రతికి బట్ట కడతాను అని అనుకోలేదు అంటూ షాకింగ్ విషయాలు చెప్పింది ఈ సీనియర్ హీరోయిన్. మనిషా కొయిరాల గతంలో క్యాన్సర్ బారిన పడి కోలుకున్నారు అన్న విషయం తెలిసిందే. అయితే ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న మనిషా కొయిరాల క్యాన్సర్ వ్యాది వచ్చినప్పుడు ఎదురైనా ఘటనల గురించి చెప్పుకొచ్చింది. క్యాన్సర్ తో పోరాడిన సమయంలో అనుభవించిన బాధను పంచుకుంది. అండాశయ క్యాన్సర్ నాలుగో దశకు చేరడంతో జీవితం పై ఆశలు వదులుకున్నా.

# ఆ మూవీ తర్వాత అవకాశాలు రాలేదు

**జై భీమ్ న్యూస్, సినిమా :**

గోవా బ్యూటీఇలియానా గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ఈమె రామ్ పోతినేని హీరోగా వై వి ఎస్ చౌదరి దర్శకత్వంలో రూపొందిన దేవదాసు సినిమాతో తెలుగు తెరకు పరిచయం అయింది.ఈ మూవీ సూపర్ సక్సెస్ కావడం అలాగే ఇందులో ఈమె తన నటనతో , అంతకు మించిన అందాలతో ప్రేక్షకులను కట్టిపడేయడంతో ఈ మూవీ తర్వాత ఈమెకు స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు దక్కాయి. అందులో భాగంగా ఈమె నటించిన చాలా సినిమాలు బాక్స్ ఆఫీస్ దగ్గర బ్లాక్ బాస్టర్ విజయాలను సాధించడంతో చాలా తక్కువ కాలం లోనే ఈమె టాలీవుడ్ స్టార్ హీరోయిన్ స్థాయికి వెళ్ళి పోయింది. తెలుగు లో స్టార్ హీరోయిన్ స్థాయికి వెళ్లి వరుస అవకాశాలు దక్కుతున్న సమయం లోనే ఈమె హిందీ సినీ పరిశ్రమ వైపు ఇంట్రెస్ట్ చూపించింది. అందులో భాగంగా హిందీ లో పలు



సినిమాలలో కూడా నటించి అందులో కొన్ని మూవీలతో మంచి విజయాలను కూడా అందుకుంది.ఇకపోతే తాజాగా ఇలియానా ఓ ఇంటర్వ్యూ లో పాల్గొంది. ఆ ఇంటర్వ్యూ లో భాగంగా తనకు సౌత్ సినిమాఇండస్ట్రీ నుండి తగినంత గుర్తింపు రాలేదు అని చెప్పుకొచ్చింది. తాజా ఇంటర్వ్యూ లో భాగంగా ఇలియానా మాట్లాడుతూ ... ఇండస్ట్రీ లో నాకు రావాల్సిన గుర్తింపు రాలేదు. అందుకు కారణం కూడా నాకు తెలియదు అని ఇలియానా చెప్పుకొచ్చింది. అలాగే హిందీ లో బర్ఫీ సినిమా చేశాక సౌత్ సినిమా ఇండస్ట్రీ నుండి నాకు సినిమా ఆఫర్ లు రాలేదు. అక్కడి నిర్మాతలు , దర్శకులు నేను బాలీవుడ్ఇండస్ట్రీ లో సెటిల్ అయ్యా ను అని అనుకున్నారు. మంచి కథ దొరికి తే నేను ఎక్కడైనా నటించడానికి ఆ సమ యంలో సిద్ధంగా ఉన్నా. కానీ నాకు అవకాశాలు ఇచ్చేందుకు ఎవరు ముందు కు రాలేదు అని ఇలియానా తాజాగా ఓ ఇంటర్వ్యూ లో భాగంగా చెప్పుకొచ్చింది.

# ఆ మూవీ చూశాక ఆ పని చేయడం ఆపేసా

**జై భీమ్ న్యూస్, సినిమా :**

మోస్ట్ బ్యూటిఫుల్ అండ్ వెరీ టాలెంటెడ్ నటిమని మిల్కీ బ్యూటీతమన్నా గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ఈమె శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందిన హ్యాపీ డేస్మూవీ తో అద్భుతమైన విజయాన్ని అందుకొని తెలుగు సినీ పరిశ్రమలో సూపర్ క్రేజ్ ను సంపాదించుకుంది.ఇక ఆ తర్వాత నుండి ఈమెకు వరుసగా టాలీవుడ్ ఇండస్ట్రీ లో క్రేజీ సినిమా అవకాశాలు దక్కాయి. అందులో భాగంగా టాలీవుడ్ ఇండస్ట్రీ లో ఉన్న దాదాపు అందరూ స్టార్ హీరోల సరసన నటించిన తమన్నా ఇప్పటికీ కూడా తెలుగు లో మంచి గుర్తింపు కలిగిన హీరోయిన్ గా కెరియర్ ను ముందుకు సాగిస్తుంది. ఇకపోతే

తాజాగా ఈ బ్యూటీ తమిళ్ లో రూపొందిన "అరుణ్మనై 4" అనే సినిమాలో కీలక పాత్రలో నటించింది ఈ మూవీ మే 3 వ తేదీన విడుదల కానుంది. ఈ సినిమా తమిళ్ తో పాటు తెలుగు లో కూడా విడుదల కానుంది. తెలుగు లో ఈ సినిమా "బాక్" అనే టైటిల్ తో విడుదల కానుంది. ఈ మూవీ తెలుగు వర్షన్ ను కూడా మే 3 వ తేదీనే రిలీజ్ కానుంది. ఈ సినిమా విడుదల తేదీ దగ్గర పడడంతో తమన్నా వరుస ఇంటర్వ్యూలలో పాల్గొంటూ ఈ సినిమాను ప్రమోట్ చేస్తుంది. అందులో భాగంగా తాజాగా ఈ బ్యూటీ ఇంటర్వ్యూ లో పాల్గొంది. ఆ ఇంటర్వ్యూలో భాగంగా తమన్న ఓ సినిమా చూశాక తనకున్న ఒక అలవాటును పూర్తిగా మానేసినట్లు చెప్పుకొచ్చింది. తాజా ఇంటర్వ్యూలో తమన్నా మాట్లాడుతూ ...
హాలీవుడ్సినిమాహౌస్ ఆఫ్

వ్యాక్స్ చూశాక చర్మం పై రోమాలు



తొలగించడం పూర్తిగా మానేశాను అని చెప్పింది. ఆ సినిమాలో వ్యాక్స్ తో పలు రకాలుగా చంపేస్తారు అని , ఆ మూవీ తర్వాత నుండి చర్మంపై రోమాలను తొలగించడం మానివేసినట్లు మిల్కీ బ్యూటీ తాజా ఇంటర్వ్యూ లో భాగంగా చెప్పింది.

# ఇద్దరు ఖైదీల జీవిత ప్రయాణం



**జై భీమ్ న్యూస్, సినిమా :**

మోహన్ భగత్, సుప్రిత సత్యనారా యణ్, భూషణ్ కళ్యాణ్, రవీంద్ర విజరు కీలక పాత్రల్లో నటించిన సినిమా 'ఆరంభం'. ఈ సినిమాను ఏవీటీ ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్ పై అభిషేక్ వీటీ నిర్మించారు. అజరు నాగ్ వి దర్శకత్వం వహించారు. ఎమోషనల్ థ్రిల్లర్గా తెరకెక్కిన ఈ సినిమా ఈనెల 10న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఈ నేపథ్యంలో ఈ చిత్ర ట్రైలర్ విడుదల కార్యక్రమాన్ని ప్రసాద్ ల్యాబ్స్‌లో నిర్వహించారు. నిర్మాత అభిషేక్ వీటీ మాట్లాడుతూ, 'ఈ సినిమా ట్రైలర్‌లో చెప్పినట్లు మనం చేసే ప్రయాణంలో మనతో ఉండే తోడు ఎవరేది చాలా ముఖ్యం. అలా నాకు ఈ సినిమా ప్రొడ్యూస్ చేసే ప్రయాణంలో టీమ్ మెంబర్స్ అంతా తోడుగా దొరికారు. సినిమా మీకు తప్పకుండా నచ్చుతుంది. ఈ సినిమా మేకింగ్ టైమ్‌లో ఇది పక్కా కమర్షియల్ ఎలిమెంట్స్ లేని సినిమా అని తెలుసు. కానీ కథ విన్నప్పుడు చాలా ఇంప్రెస్ అయ్యాను. మంచి కంటెంట్ ఉన్న సినిమాలకు ఆదరణ దక్కుతున్న రోజులు ఇవి. అలా ఈ సినిమా కూడా సక్సెస్ అవుతుందని నమ్ముతున్నాం' అని అన్నారు. 'కన్నడ నవల ఆధారంగా ఈ మూవీకి స్క్రిప్ట్ చేశాను. ఈ సినిమా కథను లైన్‌గా చెప్పాలంటే ఇద్దరు ఖైదీలు జైలు నుంచి తప్పించుకుంటారు. వారి కేసు ఇన్వెస్టిగేషన్ కోసం ఇద్దరు డిటెక్టీవ్‌లు రంగంలోకి దిగుతారు. వారికి ఒక డైరీ దొరుకుతుంది. ఖైదీల గురించి ఆ డైరీలో ఏముంది. వాళ్లు దొరికారా లేదా అనేది ఆసక్తికరం' అని దర్శకుడు అజరు నాగ్ తెలిపారు.

## కోహ్లీకి షాకిచ్చిన రుతురాజ్..



**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**
సాధారణంగా టి20 ఫార్మాట్లో బ్యాట్స్ మెన్ లదే ఆధిపత్యం కొనసాగుతుంది అని విశ్లేషకులు ఎప్పుడూ చెబుతూ ఉంటారు. ఎందుకంటే తక్కువ బంతుల్లోనే ఎక్కువ పరుగులు చేయాలి అనే టార్గెట్ ఆటగాళ్లపై ఉంటుంది. ఈ క్రమంలోనే ఇక బ్యాటింగ్ చేయడానికి వచ్చిన ప్రతి ఆటగాడు కూడా సిక్సర్లు ఫోర్లతో చెలరేగిపోతూ ఉండడం చూస్తూ ఉంటాం. అయితే ఐపీఎల్ లో కూడా ఇలాంటి బ్యాటింగ్ విధ్వంసం ప్రతి సీజన్లో కూడా కనిపిస్తూ ఉంటుంది. కానీ ఇప్పుడు 2024 ఐపీఎల్ సీజన్ మాత్రం మరింత స్పెషల్. బ్యాటింగ్ విధ్వంసం అనే పదానికి ఇక ప్రస్తుత ఐపీఎల్ సీజన్ కేరాఫ్ అడ్రస్ గా మారిపోయింది అని చెప్పాలి. ఏకంగా అద్భుతమైన ఆట తీరుతో అటు ఆటగాళ్లు విధ్వంసం సృష్టిస్తున్న తీరు అభిమానులు అందరినీ కూడా ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ప్రతి మ్యాచ్ లో కూడా 200కుపైగా పరుగులను ఎంతో అలవోకగా కొట్టేస్తున్నారు ఆటగాళ్లు. ఈ క్రమంలోనే టాప్ స్కోరర్గా ఉండేందుకు తెగ పోటీ పడుతున్నారు అని చెప్పాలి. ఆర్సిబి జట్టులో కీలక ప్లేయర్గా కొనసాగుతున్న విరాట్ కోహ్లీకి కూడా అదిరిపోయే ప్రదర్శన చేస్తున్నాడు. జట్టు గెలుపు ఓటమితో సంబంధం లేకుండా బ్యాటింగ్ విధ్వంసం సృష్టిస్తున్నాడు. ఈ క్రమంలోనే మొన్నటి వరకు విరాట్ కోహ్లీ ఐపిఎల్ సీజన్లో టాప్ స్కోరర్ గా కొనసాగుతూ ఆరెంజ్ క్యాప్ హోల్డర్ గా ఉన్నాడు అన్న విషయం తెలిసిందే. అయితే ఇటీవల పంజాబ్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్ లో మాత్రం చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ విరాట్ కోహ్లీని దాటేశాడు. ఏకంగా రుతురాజ్ 59 పరుగులు చేసి అత్యధిక పరుగుల వీరుడుగా అవతరించాడు. పంజాబ్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్ లో 62 పరుగులతో రాణించిన ఋతురాజ్ 500 పరుగులతో మొదటి స్థానంలో ఉన్న విరాట్ కోహ్లీని వెనక్కి నెట్టి అగ్రస్థానంలోకి వచ్చాడు అని చెప్పాలి.

## ముంబై టీమ్‌లో మళ్లీ బయట పడ్డ విభేదాలు



**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**
ఐపీఎల్ 2024 సీజన్‌లో ముంబై ఇండియన్స్‌కు గడ్డు రోజులు వస్తున్నాయి. మంగళవారం లక్నో సూపర్ జెయింట్స్ తో జరిగిన మ్యాచ్ లోనూ ముంబై ఇండియన్స్ ఘోరంగా ఓడిపోయింది. గత 10 మ్యాచ్‌ల్లో ముంబై ఇండియన్స్‌కు ఇది ఏడో ఓటమి. దీంతో ఆ జట్టు ప్లే ఆఫ్ అవకాశాలు మరింత సన్నగిల్లాయి. ముంబై ఇండియన్స్ ఆటతీరు సంగతి పక్కన పెడితే.. అప్పుడు ఆ జట్టులో విభేదాలు మళ్లీ రచ్చకెక్కాయి. తాజాగా కెప్టెన్ హార్దిక్ పాండ్యా, తెలుగబ్బాయి తిలక్ వర్మ మధ్య గొడవ జరిగినట్లు ప్రచారం జరుగుతోంది. ఐపీఎల్ 2024 సీజన్ ప్రారంభమైనప్పటి నుంచి ముంబై ఇండియన్స్ జట్టు వివాదాల్లో చిక్కుకుంది. ఆటతీరు కంటే నాయకత్వ మార్పు చర్చనీయాంశంగా మారింది. రోహిత్ శర్మ స్థానంలో హార్దిక్ పాండ్యాను కెప్టెన్‌గా నియమించాలనే నిర్ణయం చాలా మందికి నచ్చలేదు. దీంతో ముంబై జట్టు రెండు వర్గాలుగా విడిపోయిందని రూమర్లు వచ్చాయి. ఇప్పుడీ గొడవలు తారా స్థాయికి చేరుకున్నాయని సమాచారం. ముంబై కెప్టెన్ హార్దిక్ పాండ్యా, ఆ జట్టు యువ బ్యాటర్ తిలక్ వర్మ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగినట్లు సమాచారం. 'హిట్‌మేనియా 45' అనే ఇన్‌స్టాగ్రామ్ పేజీలో దీనికి సంబంధించి షేర్ చేసిన ఒక పోస్ట్ ఇప్పుడు వైరల్‌గా మారింది. ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ ఓడిన తర్వాత ఇద్దరు ఆటగాళ్లు ఘర్షణ పడ్డారు. తిలక్ ఆటతీరుపై హార్దిక్ పాండ్యా బహిరంగంగా విమర్శలు కురిపించడమే ఈ గొడవకు కారణమని తెలుస్తోంది. ఈ వివాదం ఎంత తారాస్థాయికి చేరిందంటే, జట్టు మాజీ కెప్టెన్ రోహిత్ శర్మతో సహా కొందరు ఆటగాళ్లు మధ్యవర్తిత్వం వహించాల్సి వచ్చింది. ఆ తర్వాత గొడవ సద్దుమణిగిందని ఈ పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఢిల్లీపై ఓటమి తర్వాత, హార్దిక్ ఒక ఇంటర్వ్యూలో తిలక్ పేరు చెప్పకుండా పరోక్షంగా అతని ఆటతీరును తప్పుపట్టాడు హార్దిక్. లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్‌పై తిలక్ దూకుడుగా ఆడకపోవడమే తమ జట్టు ఓటమికి కారణమని హార్దిక్ అభిప్రాయపడ్డాడు.

# మొన్నే మ్యాచ్ ఆడి.. అంతలోనే చనిపోయిన క్రికెటర్?

**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**
సాధారణంగా ఇండియాలో క్రికెట్ కు ఏ రేంజ్ లో క్రేజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఏకంగా క్రికెటర్లను దేవుళ్ళ లాగా ఆరాధిస్తూ ఉంటారు. ప్రేక్షకులు. ఇండియాలో ఎన్నో రకాల క్రీడలు ఉన్నప్పటికీ ఎందుకో క్రికెట్ ని అమితంగా అభిమానిస్తూ ఉంటారు. క్రికెట్ మ్యాచ్ వస్తుంది అంటే చాలు ఇక టీవీలకు అతుక్కుపోతూ ఉంటారు. చిన్నల నుంచి పెద్దల వరకు ఇలా క్రికెట్ ఆటకు వీరాభిమానులుగా కొనసాగుతూ ఉంటారు అని చెప్పాలి. అయితే ఇలా ఇండియాలో క్రికెట్ కి ఓ రేంజ్ లో క్రేజ్ ఉంటుంది కాబట్టి.. క్రికెట్ కు సంబంధించి ఏ విషయం తెరమీదికి వచ్చినా అది హాట్ టాపిక్ గా మారిపోతూ ఉంటుంది. సాధారణంగా ప్రొఫెషనల్ క్రికెట్లో ప్లేయర్గా కొనసాగుతున్న ఆటగాడు ఎవరైనా ఆకస్మికంగా మరణించాడు అంటే చాలు అది సోషల్ మీడియాలో వైరల్ గా మారిపోతూ ఉంటుంది. అయితే ఇంగ్లాండు



క్రికెట్లో ఇలాంటి విషాదకర ఘటన చోటుచేసుకుంది. దీంతో ఈ విషయం తెలిసి భారత క్రికెట్ ఫ్యాన్స్ కూడా విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇంగ్లాండ్యువ క్రికెటర్ జోష్ బేకర్ కన్నుమూశాడు. అతని వయస్సు కేవలం 20 ఏళ్లు మాత్రమే కావడం గమనార్హం. ప్రస్తుతం కౌంటి క్రికెట్ ఆడుతున్నాడు ఈ ప్లేయర్. ఎలాగైనా అటు ఇంగ్లాండ్ జాతీయ జట్టు తరపున ఆడాలని కలలు పెట్టుకున్నాడు. కానీ అర్ధాంతరంగా చివరికి 20 ఏళ్ల వయసు లోనే అతను కన్నుమూశాడు. ఇలా అతని ఆకస్మిక మృతితో ఇంగ్లాండ్ క్రికెట్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రస్తుతం అతను ప్రాతినిధ్యం వహిస్తున్న కౌంటి జట్టు వర్సేస్టర్ షైర్ ఇక ఇలా అతని మరణ వార్తను అధికారికంగా ప్రకటించింది. కానీ అతని మరణానికి గల కారణం ఏంటి అన్నది మాత్రం వెల్లడించలేదు. ప్రస్తుతం అందరూ ఇదే విషయం గురించి చర్చించుకుంటున్నారు. కాగా తన ఫస్ట్ క్లాస్ క్రికెట్ కెరియర్ లో 47 మ్యాచ్లు ఆడిన జోష్ బేకర్ 70 వికెట్లు తీసాడు. అయితే ఇతను లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ కావడం గమనార్హం. ఇటీవల బుధవారం రోజున కూడా మ్యాచ్ ఆడి ఏకంగా మూడు వికెట్లు పడగొట్టి సత్తా చాటిన ఈ యువ ఆటగాడు.. ఇలా ఆకస్మిక మరణం చెందాడు అని చెప్పాలి.

# అందుకే రింకు సింగ్‌ని సెలెక్ట్ చేయలేదు..

**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**
జూన్ నెలలో ప్రారంభం కాబోయే టి20 వరల్డ్ కప్ కు సంబంధించిన భారత జట్టు ప్రకటన తర్వాత ఎక్కడ చూసినా ఒకే విషయం గురించి చర్చ జరుగుతుంది. అదే రింకు సింగ్ గురించి. గత ఏడాది ఐపీఎల్ నుంచి అద్భుతమైన ఫాం కొనసాగిస్తూ అదిరిపోయే ప్రదర్శనలు చేస్తూ వస్తున్న రింకు సింగ్ కు ఎందుకు చోటు దక్కలేదు. సెలెక్టర్లు అతని విషయంలో ఏకంగా వివక్ష పూరితంగా వ్యవహరించారు అంటూ అందరూ విమర్శలు గుప్పిస్తున్నారు. వరల్డ్ కప్ కోసం ఎంపిక చేసిన ప్లేయర్లతో పోల్చి చూస్తే అటు రింకు సింగ్ ఐపీఎల్లో అద్భుతమైన ఫామ్ కనబరుస్తున్నప్పటికీ అతని పక్కన పెట్టడంపై ఎంతో మంది మాజీ క్రికెటర్లు కూడా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఉన్నారు అన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే రింగు సింగ్‌ని ఏకంగా బలి పశువును చేశారు అంటూ కొంతమంది మాజీలు ఘాటు విమర్శలు కూడా చేస్తున్నారు. అయితే ఇలా రింకు సింగ్‌ను ఎందుకు భారత జట్టులోకి సెలెక్ట్ చేయలేకపోయాము అనే విషయంపై టీమ్ ఇండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగర్కర్ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దురదృష్టవశాత్తు టి20 వరల్డ్ కప్‌కు రింకూ సింగ్‌ను ఎంపిక చేయలేకపోయా మని అజిత్ అగర్కర్ చెప్పుకొచ్చాడు. జట్టులో ఎక్స్ ట్రా బౌలర్ అవసరం ఉండడంతోనే రింకు సింగ్ కి చోటు దక్కలేదు అంటూ అజిత్ అగర్కర్ చెప్పుకొచ్చాడు. కానీ టి20 వరల్డ్ కప్ కు అతడిని సెలెక్ట్ చేయకపోవడంతో రింకు ఫ్యాన్స్ అందరు కూడా తీవ్రంగానిరాశకు గురి అయ్యారు ఐపీఎల్ తో పాటు గత టి20 మ్యాచ్లలో కూడా అద్భుతంగా రాయించిన అతన్ని పక్కన పెట్టడం ఇక భారత జట్టుకు ఎంతో మైనస్‌గా మారుతుంది అంటూ మాజీలు అభిప్రాయం వ్యక్తం చేస్తూ ఉండగా రింకు సింగ్ పై



సెలెక్టర్లు ఇలా వివక్ష చూపడం నిజంగా అన్యాయం అంటూ అటు అభిమానులు సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తూ బీసీసీఐపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# చెన్నైపై విజయం.. పంజాబ్ అరుదైన రికార్డ్?

**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**
ప్రస్తుతం ఐపీఎల్‌లోని ప్రతి మ్యాచ్ కూడా ఉత్కంఠ భరితంగా సాగుతూ ప్రేక్షకులందరికీ కూడా అదిరిపోయే ఎంటర్టైన్మెంట్ పంచుతూ ఉంది అన్న విషయం తెలిసిందే. అయితే ఏ మ్యాచ్‌లో ఎవరు విజయం సాధిస్తారు అనే విషయంపై మాత్రం ఉత్కంఠ నెలకొంటుంది. చివరి వరకు కూడా ఎంతో రసవత్తరంగా సాగుతున్న మ్యాచ్లో ఇక భారీ స్కోర్లు నమోదు అవుతున్నాయి అని చెప్పాలి. ఇక ఇరు జట్లు కూడా భారీ స్కోర్ నమోదు చేస్తూ గెలుపు కోసం వీరోచితమైన పోరాటం చేస్తున్నాయ్. దీంతో ప్రతి మ్యాచ్‌లో కూడా అనూహ్యమైన ఫలితాలు వస్తూ ఉండడం గమనార్హం. అయితే ఇటీవల చెన్నై సూపర్ కింగ్స్, పంజాబ్ కింగ్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్లో కూడా ప్రేక్షకులు ఊహించని ఫలితం వచ్చింది. ఈసారి ఋతురాజ్ గైక్వాడ్ కెప్టెన్సీలో బరిలోకి దిగిన చెన్నై సూపర్ కింగ్స్ జట్టు మంచి ప్రదర్శన చేస్తూ ఆకట్టుకుంటుంది. ప్లే ఆఫ్ లో అడుగు పెట్టేలాగే కనిపిస్తూ ఉంది అని చెప్పాలి. ఇటీవల పంజాబీ



కింగ్స్ జరిగిన మ్యాచ్లో చెన్నై సూపర్ కింగ్స్ తప్పకుండా భారీ విజయాన్ని సాధిస్తుంది అని అభిమానులు అందరూ కూడా అంచనాలు పెట్టుకున్నారు. కానీ ఊహించని విధంగా బ్యాటింగ్ విభాగం విఫలం కావడంతో.. ఇక పంజాబ్ చేతిలో ఘోర ఓటమి చవిచూసింది. చెన్నై తమ ముందు ఉంచిన టార్గెట్ ను అతి తక్కువ సమయంలోనే చేదించి రికార్డు క్రియేట్ చేసింది పంజాబ్ జట్టు. ఇక ఈ విజయంతో ముంబై ఇండియన్స్ రికార్డును సమం చేసింది అని చెప్పాలి. ఏకంగా చెన్నై సూపర్ కింగ్స్ జట్టుని వరుసగా 5 సార్లు ఓడించింది పంజాబ్ కింగ్స్ జట్టు. దీంతో ముంబై తర్వాత ఈ ఫీట్ సాధించిన జట్టుగా నిలిచింది. మరోవైపు చపాక్ మైదానంలో చెన్నై సూపర్ కింగ్స్ పై అత్యధిక విజయాలు సాధించిన జట్టుగా కూడా ముంబై తర్వాత స్థానంలో పంజాబ్ కింగ్స్ నిలిచింది అని చెప్పాలి. ఇప్పటివరకు ముంబై ఐదు సార్లు చపాక్ స్టేడియంలో చెన్నైని ఓడించగా.. పంజాబ్ ఇప్పటివరకు చెన్నై పై చపాక్ స్టేడియంలో నాలుగు సార్లు విజేతగా నిలిచింది. కాగా చెన్నైలోనే చపాక్ స్టేడియం అటు సీఎస్కేకి హోమ్ గ్రౌండ్ గా కొనసాగుతోంది అన్న విషయం తెలిసిందే.

# చెన్నైకు గట్టి దెబ్బ.. బౌలర్లందరూ జంప్ !

**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**
ఐపీఎల్ 2024లో చెన్నై సూపర్ కింగ్స్‌కు గట్టి షాక్ తగిలింది. ఓవైపు ప్లే ఆఫ్స్ బెర్తుల కోసం జట్ల మధ్య రేసు రసవత్తరంగా జరగుతుండగా.. చెన్నైకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. సీఎస్కే జట్టు నుంచి ఒకే సారి ఐదుగురు బౌలర్లు దూరం అయినట్లుగా తెలుస్తొంది. చెపాక్ వేదికగా (బుధవారం) పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో.. చెన్నై ఏడు వికెట్ల తేడాతో ఓటమి పాలైంది. సీఎస్కే తన తదుపరి మ్యాచ్‌ను కూడా పంజాబ్ కింగ్స్‌తోనే ఆడనుంది. ఈ మ్యాచ్ మే 5న ధర్మశాల వేదికగా జరగనుంది. అయితే, ఈ మ్యాచ్‌కు చెన్నై జట్టుకు చెందిన ఐదుగురు స్టార్ బౌలర్లు ముస్తాఫిజుర్ రహ్మాన్, దీపక్ చహర్, తుషార్ దేశ్‌పాండే, మతీషా పతిరణా, మహేశ్ తీక్షణ లు వివిధ కారణాలతో అందుబాటులో ఉండే అవకాశాలు లేవు. వీరు ఎప్పుడు తిరిగి జట్టుతో చేరతారనే ఖచ్చితమైన సమాచారం లేదని క్రికెట్ విశ్లేషకులు చెబుతున్నారు. టీ20 ప్రపంచకప్ సన్నాహకాల్లో భాగంగా జింబాబ్వేతో బంగ్లాదేశ్ ఐదు మ్యాచుల టీ20 సిరీస్ ఆడనుంది. ఈ నేపథ్యంలో ముస్తాఫిజుర్ స్వదేశానికి వెళ్లనున్నాడు. బుధవారం పంజాబ్‌తో జరిగిన మ్యాచ్ ముస్తాఫిజుర్ కి ఈ సీజన్‌లో చివరి మ్యాచ్. పంజాబ్ కింగ్స్‌తో (బుధవారం) జరిగిన మ్యాచ్‌లో




దీపక్ చహర్ గాయపడ్డాడు. తొలి ఓవర్‌లో రెండు బంతులే వేసి మైదానాన్ని వీడాడు. అతడి గాయంపై ఇప్పటి వరకు ఎలాంటి అప్‌డేట్ లేదు. అయితే, అతడు కోలుకునేందుకు నాలుగు నుంచి ఐదు రోజులు సమయం పట్టనుందని తెలుస్తోంది. మరోవైపు తుషార్ దేశ్‌పాండే జ్వరంతో బాధపడుతున్నాడు. మతీషా పతిరణా, మహేశ్ తీక్షణలు టీ20 ప్రపంచకప్‌కు వీసా ప్రాసెస్ కోసం శ్రీలంకకు వెళ్లారు. దీంతో ఐదుగురు స్టార్ బౌలర్లు లేకుండానే మే 5వ తేదీన పంజాబ్‌తో చెన్నై మ్యాచ్ ఆడనుంది. దీంతో చెన్నైకి ఒకరకంగా గట్టి దెబ్బే తగిలిందని క్రికెట్ విశ్లేషకులు అంటున్నారు. ఇక ఈ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ ఇప్పటివరకు 10 మ్యాచులు ఆడి.. ఐదు మ్యాచుల్లో గెలవగా మరో ఐదు మ్యాచుల్లో ఓడింది. దీంతో 10 పాయింట్లతో పట్టికలో నాలుగో స్థానంలో కొనసాగుతోంది.

# సపోటా జ్యూస్‌తో అలాంటి సమస్యలకు చెక్..!



**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**
వేసవికాలంలో ఎక్కువ మంది తరచూ జ్యూసులు తాగుతూ ఉంటారు.. మరి కొంత మంది సోడాలు, కొబ్బరి బోండాలు, చెరుకు రసం వంటివి కూడా తాగుతూ ఉంటారు. అయితే సపోటా జ్యూస్‌ని కూడా తాగే వారు చాలా తక్కువ మందే ఉంటారు.వీటిని జ్యూస్గా షుగర్ పేషెంట్లు చేసుకొని మాత్రం తాగకూడదట. ఎందుకంటే దీని వల్ల షుగర్ లెవెల్స్ మరింత ఎక్కువ అవుతాయని నిపుణులు తెలియజేస్తున్నారు. వీటితో పాటు డైట్ లో ఉన్నవారు మాత్రం అసలు వీటిని ముట్టుకోకపోవడమే మంచిదట. మరి సపోటా జ్యూస్ ని తాగడం వల్ల కలిగే ప్రయోజనాలను ఇప్పుడు ఒకసారి చూద్దాం.సపోటా జ్యూస్ లో ఎక్కువగా ఫైబర్ ఉండడం వల్ల జీర్ణవ్యవస్థను కూడా ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. దీనివల్ల మలబద్ధక సమస్యను కూడా మనం నివారించుకోవచ్చు. సపోటా జ్యూస్ తాగడం వల్ల ఇందులో ఉండే పొటాషియం గుండె కండరాల పనితీరును కూడా మెరుగుపరడానికి ఉపయోగపడుతుంది. అలాగే రక్తపోటును కూడా నియంత్రించడానికి సహాయపడుతుంది. సపోటా జ్యూస్ తరచూ తాగడం వల్ల ఇందులో ఉండే క్యాల్షియం ఎముకలను బలోపేతంగా చేయడానికి ఉపయోగపడుతుంది. విటమిన్ ఏ సపోటాలో ఉండడం వల్ల కంటి సమస్యలను కూడా దూరం చేస్తుందట. అలాగే జలుబు ఫ్లూ వంటి వాటిని కూడా దరికి చేరనివ్వకుండా పోరాడేటువంటి శక్తి ఇస్తుంది.జుట్టు రాలిపోతున్న సమస్యతో ఇబ్బంది పడేవారు వారానికి ఒక్కసారైనా సపోటా జ్యూస్ తాగడం వల్ల జుట్టు ఒత్తుగా పెరుగుతుంది. సపోటా జ్యూస్ ని తాగడం వల్ల తలలో బ్లడ్ సర్క్యులేషన్ చాలా చురుకుగా ఉంటుందట .అలాగే శరీరంలోని అవయవాలు కూడా చాలా ఆరోగ్యంగా పనిచేస్తాయని నిపుణులు తెలియజేస్తున్నారు. మగవారు సపోటా జ్యూస్‌ను ఎక్కువగా తాగడం వల్ల మంచి లాభాలు కలిగి ఉంటాయి.

# విటమిన్ డి లభించే ఫుడ్‌లను తీసుకోండి..




**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**
శరీరానికి తగినన్ని ప్రోటీన్లు, విటమిన్లు అందితేనే ఆరోగ్యంగా ఉంటాము. మినరల్స్ వంటివి కూడా చాలా అవసరం. కానీ బిజీ షెడ్యూల్ వల్ల, అధిక పనుల వల్ల ఆరోగ్యం మీద దృష్టి పెట్టడం లేదు చాలా మంది.దీంతో ఆసుపత్రుల సంఖ్య, రోగిస్టుల సంఖ్య పెరుగుతుంది. ఇక ఫ్రీగా వచ్చే విటమిన్ డి గురించి, దాని ప్రయోజనాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మరి ఈ విటమిన్ డి ఉదయం వచ్చే సూర్య కిరణాల వల్లనే కాదు కొన్ని తక్కువ ధరలో లభించే ఫుడ్ లలో కూడా ఉంటుంది. అవేంటి అంటే.. విటమిన్ డి లోపం వల్ల చర్మం, ఎముకలు, రోగనిరోధక శక్తి మీద ప్రభావం పడుతుంది. అందుకే విటమిన్ డి రిచ్ ఫుడ్స్ ను తీసుకోవాలి. ఎముకల ఎదుగుదలకు, రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి, కణాల పెరుగుదల, అభివృద్ధికి తోడ్పడుతుంది విటమిన్ డి. ఈ విటమిన్ డి కొన్ని సహజమైన ఆహారాలలో, లేదంటే సప్లిమెంట్స్ ద్వారా లభిస్తుంది. గుడ్డులోని పచ్చసొన లో కూడా విటమిన్ డి ఉంటుంది. ఒక గుడ్డులోని పచ్చసొనలో 37 ఐయూ విటమిన్ లభిస్తుంది. ఒక 3.5 ఔన్స్ సాల్మన్ ఫిల్లెట్లు 450 ×ఖ విటమిన్ ఉంటుంది. సాల్మాన్, ట్యూనా, సార్డిన్, మకారూన్, హెర్రింగ్ వంటి చేపల్లో విటమిన్ డి పుష్కలంగా ఉంటుంది. శరీరంలో అతి ముఖ్యమైన పోషకాల్లో విటమిన్ డి కూడా ఒకటి కాబట్టి కచ్చితంగా రోజు వారి ఆహారంలో ఈ విటమిన్ ఉండేలా చేసుకోవాలి. వీటి కోసం పుట్టగొడుగులు, ఆవు పాలు కూడా తీసుకోవచ్చు. ఇక ఉదయం కాసేపు ఎండలో నిల్చొంటే చాలు ఫ్రీగా మీకు విటమిన్ డి వచ్చేస్తుంది. కాబట్టి ఫ్రీగా వచ్చే ఈ విటమిన్ ను కాదనకుండా ఉదయం ఎండలో నిల్చొండి. కొన్ని ఆహార పదార్థాలు కూడా తీసుకోండి.

# క్యాల్షియం సప్లిమెంట్లు తీసుకోవాలి



**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**
మన శరీరంలో క్యాల్షియం ముఖ్యమైన పోషకం. ఎముకలు బలంగా ఉండాలన్నా, దంతాలు దృఢంగా ఉండాలన్నా, గుండెతో సహా కండరాల సంకోచాలను నియంత్రించాలన్నా, నరాల వ్యవస్థ ఆరోగ్యంగా ఉండాలన్నా...అన్నింటికీ క్యాల్షియం అవసరం పడుతుంది. హార్మోన్ల ఉత్పత్తిలో, కణాల సిగ్నలింగ్ వ్యవస్థలో, ఎంజైముల పనితీరులో క్యాల్షియం పాత్ర ముఖ్యమైనది. అయితే శరీరంలో ఎప్పుడైతే కాల్షియం తగ్గుతుందో.. అది కొన్ని సంకేతాల ద్వారా మనకు ఆ విషయాన్ని తెలియజేస్తుంది. అప్పుడు వైద్యులను సంప్రదించి ప్రతిరోజూ క్యాల్షియం సప్లిమెంట్లు తీసుకోవడం చాలా అవసరం. కండరాల పనితీరుకు కాల్షియం కీలకమైనది. క్యాల్షియం స్థాయిలు తక్కువగా ఉంటే కండరాలు సరిగా పనిచేయలేవు. కండరాల్లో తిమ్మిరి పట్టడం అధికమవుతుంది. నీరసంగా అనిపిస్తుంది. అలాగే ఏదైనా పని చేస్తున్నప్పుడే కాదు, విశ్రాంతి తీసుకున్నప్పుడు కూడా కాళ్లు, పాదాలు, చేతుల్లోని కండరాలలో తిమ్మిరిగా అనిపించవచ్చు. కాలుష్యం తగ్గడం వల్ల నాడీ వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుంది. శరీరం జలదరించినట్టు అనిపిస్తుంది. వేళ్లు, కాళ్లు, పెదవులు, నాలుక వంటి భాగాల చివర సూదులతో పొడిచినట్టు అనిపిస్తుంది. క్యాల్షియం స్థాయిలు తగ్గితే నరాల పనితీరులో అంతరాయం కలుగుతుంది.
కాల్షియం స్థాయిలు తగ్గితే కండరాలు బలహీనంగా మారుతాయి. దీనివల్ల తీవ్ర అలసటగా అనిపిస్తుంది. ఏ పనీ చేయాలనిపించదు. చేతులు, కాళ్లల్లో ఉన్న కండరాలు సహకరించవు. బద్ధకంగా అనిపిస్తుంది.వేలి గోళ్లు కూడా మన ఆరోగ్యాన్ని సూచిస్తాయి. క్యాల్షియం స్థాయిలను గోళ్ల ద్వారా తెలుసుకోవచ్చు. శరీరంలో తగినంత కాల్షియం లేకపోతే గోళ్లు పెళుసుగా మారిపోతాయి. గోళ్ల చివర్లు విరిగిపోతూ, చీలిపోతూ ఉంటాయి. అవి ఆరోగ్యంగా, అందంగా కనిపించవు.క్యాల్షియం అనేది దంతాల ఎనామెల్‌లో ముఖ్యమైన భాగం. ఇది దంతాల పై పొరను రక్షిస్తూ ఉంటుంది. కాల్షియం తగినంత అందకపోతే ఎనామిల్ బలహీనపడుతుంది. దంత క్షయం వంటి సమస్యలు వస్తాయి. త్వరగా దంతాలు ఊడిపోతాయి. అలాగే చిగుళ్ల వ్యాధి కూడా రావచ్చు. బలమైన ఆరోగ్యకరమైన ఎముకలు కోసం క్యాల్షియం చాలా కీలకం. దీర్ఘకాలికంగా కాల్షియం లోపిస్తే ఎముక బలహీనంగా మారుతుంది. దీనివల్ల ఆర్థరైటిస్ వంటి వ్యాధులు రావచ్చు. గుండె కొట్టుకునే వేగాన్ని నియంత్రించే విద్యుత్ ప్రేరణలను నియంత్రించే శక్తి క్యాల్షియంకి ఉంది. క్యాల్షియం స్థాయి తక్కువగా ఉన్నప్పుడు గుండె లయలో అంతరాయాలు ఏర్పడతాయి. దీనిని కార్డియాక్ అరిథ్మియా అని పిలుస్తారు. దీనివల్ల గుండె దడ రావడం, హృదయ స్పందనలు క్రమ రహితంగా ఉండడం, ఛాతీలో కాస్త నొప్పి రావడం వంటివి జరుగుతాయి.

# ఉడకబెట్టిన వేరుశనగల ప్రయోజనాలు



**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**
వేరుశనగ ఉపయోగాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. దీని వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయి. ఇందులో చాలా పోషకాలు ఉంటాయి. పలు రకాల వంటకాల్లో కూడా వేరుశనగను ఉపయోగిస్తారు.దీన్ని తినడం వల్ల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కొందరు స్నాక్స్ లాగా తింటే మరికొందరు వేయించుకొని తింటారు. మరికొందరు ఇతర స్వీట్ల మాదిరి చేసుకొని తింటారు. అయితే వేరు శనగను ఉడకబెట్టి తినడం వల్ల ఆరోగ్యానికి మరింత మంచిది అంటున్నారు నిపుణులు. మరి అవేంటో తెలుసుకోండి. మెదడు ఆరోగ్యం.. వేరుశనగ తినడం వల్ల మెదడు షార్ప్‌గా ఉంటుందట. బ్రెయిన్ ఆరోగ్యానికి చాలా మంచిది. ఇక ఉడకబెట్టిన పల్లీలు తింటే మెదడు పనితీరు మెరుగుపడటమే కాదు యాక్టివ్ గా ఉంటుందట. మతిమరుపు సమస్య తగ్గి జ్ఞాపక శక్తి పెరుగుతుంది. పిల్లలకు ఇవ్వడం వల్ల బ్రెయిన్ పెరుగుదల బాగుంటుంది అంటున్నారు నిపుణులు. బరువు నియంత్రణ.. ఉడకబెట్టిన పల్లీల వల్ల బరువు నియంత్రణలో ఉంటుంది. వీటిలో కేలరీలు తక్కువగా, ఫైబర్, ప్రోటీన్ లు ఎక్కువగా ఉంటాయి. కొద్దిగా తీసుకున్నా కడుపు నిండిన భావన ఉంటుంది. దీని వల్ల ఆహార పదార్థాలు తీసుకోరు కాబట్టి వెయిట్ లాస్ అవుతారు. యాంటీ ఆక్సిడెంట్లు.. ఉడకబెట్టిన వేరుశనగలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. వీటి వల్ల చర్మానికి, ఆరోగ్యానికి, జుట్టుకు మంచిది. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. అదే విధంగా ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను కూడా తగ్గిస్తాయట. బ్లడ్ షుగర్.. ఉడకబెట్టిన పల్లీలు తినడం వల్ల బ్లడ్ షుగర్ కంట్రోల్ అవుతుంది అంటున్నారు నిపుణులు. చక్కెర స్థాయిలను తగ్గించి ప్రోటీన్, ఫైబర్ మెండుగా ఉండి తక్కువ క్యాలరీలు లభిస్తాయి. కాబట్టి డయాబెటీస్ ఉన్నవారు ఉడకబెట్టిన పల్లీలు తినడం చాలా మంచిది.

# ధూమపానం.. ఆర్థరైటిస్‌కు కారణమవుతుందా ?



**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**
ఆర్థరైటిస్ ఈ వ్యాధి వయస్సు పైబడిన వారిలో కనిపించే వ్యాధి. అయితే ఈ వ్యాధిలో కూడా అనేక రకాలు ఉన్నాయి. వీటిలో ఒకటే రుమటాయిడ్ ఆర్థరైటిస్.ఈ వ్యాధి వల్ల శరీరంలోని కీళ్లలో నొప్పి, వాపు వస్తుంది. ఈ వ్యాధికి చాలా కారణాలు ఉన్నాయి. అయితే వయసు పెరిగే కొద్దీ కీళ్ల నొప్పుల సమస్య సాధారణంగా మారింది. ఈ సమస్య చిన్న వయసులో కూడా వస్తుంది. ఇప్పటికీ ఈ సమస్య 50 ఏళ్లు పైబడిన వారిలో ఎక్కువగా కనిపిస్తుంది. ఈ వ్యాధిని సకాలంలో నియంత్రించకపోతే, రోగి నడవడానికి కూడా ఇబ్బంది పడతాడు. ఈ వ్యాధి మొత్తం శరీరం, కీళ్లలో తీవ్రమైన నొప్పిని కలిగిస్తుంది. రుమటాయిడ్ ఆర్థరైటిస్ అనేది ఒక రకమైన ఆటో ఇమ్యూన్ వ్యాధి అని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ సందర్భంలో శరీరం రోగనిరోధక వ్యవస్థలో ఆటంకం ఏర్పడుతుంది. దీని కారణంగా రోగనిరోధక వ్యవస్థ శరీర కణజాలం పై దాడి చేయడం ప్రారంభిస్తుంది. దీని కారణంగా, కీళ్లలో నొప్పి, వాపు ఉంటుంది. చేతులు, మణికట్టు, మోకాళ్లలో స్థిరమైన నొప్పి ఈ వ్యాధి కారణంగా ఉంటుంది. ఈ వ్యాధిని సకాలంలో నియంత్రించలేకపోతే, ఇది పెరుగుతూనే ఉంటుంది. నియంత్రించక పోతే, రుమటాయిడ్ ఆర్థరైటిస్ శరీరంలోని అనేక ఇతర భాగాలను కూడా ప్రభావితం చేస్తుంది. దీని వల్ల గుండె, చర్మ, ఊపిరి తిత్తుల వ్యాధులు వచ్చే ప్రమాదం కూడా ఉంది. అనేక సందర్భాల్లో ధూమపానం రుమటాయిడ్ ఆర్థరైటిస్‌కు ప్రమాద కారకంగా ఉంటుందని వైద్యనిపుణులు చెబుతున్నారు. ఎక్కువగా ధూమపానం చేసే వ్యక్తులు ఇతరుల కంటే రుమటాయిడ్ ఆర్థరైటిస్ ప్రమాదాన్ని ఎక్కువగా కలిగి ఉంటారు. అయితే ధూమపానం ఈ వ్యాధికి కారణం కాదు. ఇది దాని ప్రమాద కారకాల్లో ఒకటి. నేటికీ చాలా వరకు రుమటాయిడ్ ఆర్థరైటిస్ కేసులు వయసు పెరుగుతున్న వారిలో మాత్రమే వస్తాయని నిపుణులు చెప్పారు. ఇప్పుడు వ్యాధి నిర్ధారణ కేసులు కూడా పెరిగాయి. దీంతో ఈ వ్యాధి పై ప్రజల్లో అవగాహన పెరుగుతోంది.